

## చౌటుప్పల్‌లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయం : మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 22, మే 2023 | 16 పేజీలు




# మిల్లర్ల.. చేతివాటం

- చోద్యం చూస్తున్న అధికారులు
- తరుగు పేరుతో దోపిడి
- క్వింటాలుకు 3 కిలోల నుంచి 5 కిలోల వరకు కోత
- కలెక్టర్ మాటలు లెక్క చేయని మిల్లర్లు
- రైతులు రాస్తారోకోలు చేస్తున్నా పట్టించుకోని అధికారులు

తాలు పేరుతో తరుగు తీయడం వల్ల రైతులు నష్టపోతున్నారు. ఈ ఏడాది అధికారులు ఎలక్ట్రిక్ కాంటాలు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, ధాన్యం తూర్పురా పట్టడానికి కొనుగోలు కేంద్రాలకు యంత్రాలను అందజేసింది. ఈ యంత్రాలతో ధాన్యం తూర్పు పట్టి తూకం వేస్తున్నారు. అయినా సరే మిల్లర్లు తరుగు తీస్తున్నారు. తూర్పు పట్టిన ధాన్యమైతే బస్తాకు (40 కిలోల బస్తా) కిలో తీస్తుండగా తూర్పు పట్టని ధాన్యం అయితే క్వింటాల్‌కు 3 నుంచి 5 కిలోలు తరుగు తీస్తున్నారు. లేదంటే బ్యాగ్‌కు 42 కిలోలు పెట్టండి. అలా అయితేనే మిల్లుకు ధాన్యం తీసుకరండి అని చెబుతున్నారు. మిల్లర్లు బహిరంగంగా తరుగు తీస్తున్నా అధికారులు పెద్దగా స్పందించడం లేదు.



శాలిగౌరారం, ప్రభాతవార్త

2 లో..





# గాలి, వాన.. బీభత్సం

2లో...

- జిల్లాలో ఆరు మండలాల్లో ప్రభావం
- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు
- కోళ్ల ఫాంలో కోడి పిల్లలు మృతి



నడిగూడెం, ప్రభాతవార్త : శనివారం సాయంత్రం సూర్యాపేట జిల్లాలోని ఆరు మండలాల్లో గాలి, వాన బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వచ్చిన గాలి, వానకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. తీవ్ర నష్టాన్ని కలిగించింది. నాగారం, తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, ఆత్మకూరు(ఎస్), నూతనకల్ మండలాల్లో గాలి, వడగండ్ల వాన ప్రభావం చూపింది. ఆయా మండలాల్లో అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో పాటు వర్షం సంభవించింది. ఈదురుగాలులు వీచడంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.



2లో...

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు

డిండి, మే 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లోవున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం నల్లగొండ జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలోని ధాన్యపు రాశులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను జాయింట్ కలెక్టర్‌తో ఏకరువు పెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజను కొంటది కంగారు పడాల్సిన అవసరం లేదని, కొద్దిగా



2లో...

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలో రావటం ఖాయం : జానారెడ్డి



2లో...

## ప్రభుత్వ భూముల్లో గుడిసెలు

నేరేడుచర్లటౌన్ మే 21 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలీటీపరిధిలోని జాన్‌పహడ్‌రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, బైపాస్ రహదారిలో సర్వేనెం.243, 244 ప్రభుత్వ భూములలో శనివారం

# మిల్లర్ల చేతివాటం

(మొదటి పేజీ తరువాయి..)

మండల పరిధిలోని వల్లాల కొనుగోలు కేంద్రం నుంచి 674 బస్తాలు 265 క్వింటాళ్ల ధాన్యం వల్లాల సాయి బాలాజీ రైస్ మిల్లుకు పంపగా వారు తరుగు తీసి 647 బస్తాల్లో 247 క్వింటాళ్ల ధాన్యం వచ్చినట్లు రాసిచ్చారు. దీని వల్ల 9 క్వింటాల తరుగు తీసారు. దీని వల్ల రూ.18 వేలు రైతులకు నష్టం వాటిల్లింది. పది మందికి పట్టెడన్నం పెట్టే రైతుకు పుట్టెడు కష్టాలు వచ్చాయి. సాగు భారమైన తరుణంలో చెమటోడ్చి పంట పండిస్తే తరుగు పేరుతో దోపిడికి గురవుతున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఏలాంటి నష్టం జరగకుండా చూస్తాం. తడిసిన ధాన్యం సైతం కొంటామని చెబుతున్నా అది ఎక్కడ అమలు కావడం లేదంటున్నారు. తూర్పు పట్టిన ధాన్యాన్ని తీసుకవెల్లిన మిల్లర్లు తరుగు పేరుతో దోచేస్తున్నారు. ఒక్కో క్వింటాకు 3 నుంచి 5 కేజీల వరకు తరుగు తీస్తున్నారు. నల్గొండ జిల్లాలో 6.50 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి 278 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 140 కేంద్రాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో 138 కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని సాయి బాలాజీ రైస్ మిల్లు(వల్లాల), పవన్ సాయి రైస్ మిల్లు(పెర్క కొండారం)లకు తరలించేందుకు అధికారులు అనుమతులు ఇచ్చారు. తాలు పేరుతో తరుగు తీయడం వల్ల రైతులు నష్టపోతున్నారు. ఈ ఏడాది అధికారులు ఎలక్ట్రిక్ కాంటాలు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, ధాన్యం తూర్పురా పట్టడానికి కొనుగోలు కేంద్రాలకు యంత్రాలను అందజేసింది. ఈ యంత్రాలతో ధాన్యం తూర్పు పట్టి తూకం వేస్తున్నారు. అయినా సరే మిల్లర్లు తరుగు తీస్తున్నారు. తూర్పు పట్టిన ధాన్యమైతే బస్తాకు (40 కిలోల బస్తా) కిలో తీస్తుండగా తూర్పు పట్టని ధాన్యం అయితే క్వింటాల్‌కు 3 నుంచి 5 కిలోలు తరుగు తీస్తున్నారు. లేదంటే బ్యాగ్‌కు 42 కిలోలు పెట్టండి. అలా అయితేనే మిల్లుకు ధాన్యం తీసుకరండి అని చెబుతున్నారు. మిల్లర్లు బహిరంగంగా తరుగు తీస్తున్న అధికారులు పెద్దగా స్పందించడం లేదు. ధాన్యం తూర్పు పట్టిన తర్వాతే ఏఈఓలు తూకం వేయడానికి టోకెన్ ఇస్తున్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తూర్పు పట్టకపోతే రైతు ధాన్యం తూకం వేయడం లేదు. అయినా తరుగు తీయాల్సి అవసరం ఏముంది. పైగా తూర్పు పట్టకపోతేనే తరుగు తీస్తున్నారని అధికారులు చెబుతున్నారు. కొన్ని కేంద్రాల్లో 40 కిలోల 700 గ్రాములకు బదులు 42 కిలోల వరకు పెట్టి తూకం వేస్తున్నారు. దీంతో రైతు రెండు రకాలుగా నష్టపోతున్నాడు. రెండు కలిపితే క్వింటాకు దాదాపు 8 కిలోల వరకు నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. వారం రోజుల క్రితం అదనపు కలెక్టర్, ఆర్‌డిఓలు వచ్చి మిల్లర్లకు తరుగు తీసివేయకుండా దిగుమతి చేసుకోవాలని చెప్పారు. అయిన మిల్లర్లు అధికారుల మాటలు చెవునెట్టకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మిమర్శలున్నాయి.

# గాలి, వాన బీభత్సం

(మొదటి పేజీ తరువాయి..)

మే నెల వచ్చిందంటే జనానికి భయాందోళన. ఒకవైపు ఎండలతో ప్రజలు అల్లాడుతున్నారు. మరో వైపు ఎప్పుడు గాలి, వాన వస్తుందో అర్థం కాని పరిస్థితి. సాయంత్రం అవగానే మేఘాలు కమ్ముకోవడం,ఈదురుగాలులు రావడం, వాతావరణం చల్లబడడం జరుగుతుంది. ఏ రోజు ఏ ప్రాంతంలో గాలి, వాన వస్తుందో ఎవరూ ఊహించని పరిస్థితి. ఏప్రిల్ మాసంలో అకాల వర్షాలు, ఈదురుగాలులకు, వడగండ్లకు రైతులు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడిప్పుడే రైతులు జరిగిన నష్టం నుండి కోలుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం సూర్యాపేట జిల్లాలోని ఆరు మండలాల్లో గాలి, వాన భీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వచ్చిన గాలి వానకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. తీవ్ర నష్టాన్ని కలిగించింది. నాగారం, తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, ఆత్మకూరు(ఎస్), నూతనకల్ మండలాల్లో గాలి, వడగండ్ల వాన ప్రభావం చూపింది. ఆయా మండలాల్లో అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో పాటు వర్షం సంభవించింది. ఈదురుగాలులు వీచడంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అధికారులు విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. అంతే కాకుండా చెట్లు కూలి కిందపడ్డాయి. రహదారులపై పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నాగారం మండలంలో మూడు కోళ్ల ఫారాలలో కోడి పిల్లలు మృతి చెందాయి. షెడ్లలో కోడి పిల్లలను పెంచుతున్నారు. భారీగా వీచిన ఈదురుగాలులకు షెడ్ల పైకప్పులు ఎగిరిపడడంతో కోడి పిల్లలు చనిపోయాయి. మృతి చెందిన కోడి పిల్లల విలువ లక్షల్లో ఉంటుందని భాదితుడు పేరొ్కంటున్నారు. సుమారు 1500 పైచిలుకు కోడి పిల్లలు ఉంచవచ్చని అంచనా. షెడ్లు కూడా దెబ్బతిన్నాయి. భారీ నష్టం వాటిల్లింది. సూర్యాపేట నుండ జనగాం జాతీయ రహదారి పక్కనే ఏర్పాటు చేసిన సూచిక బోర్డు గాలికి కిందపడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. పరిస్థితి తెలుసుకున్న పోలీసులు జోక్యం చేసుకుని కిందపడిన బోర్డును తొలగించి రాకపోకలను పునరుద్దరించారు. నూతనకల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం రాశులపై కప్పిన పట్టాలు గాలికి ఎగిరిపోయాయి. వర్షానికి ధాన్యం తడిచింది. తిరుమలగిరి మార్కెట్‌లో కూడా ధాన్యం కొంత మేరకు తడిచింది. అర్వపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షపు నీరు చేరడంతో నష్టం జరిగింది. ఇదే నెల మొదటి వారంలో కూడా అకాల వర్షాలకు ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులు తడిచి రైతులు నష్టపోయారు. తడిచిన ధాన్యం కొనుగోలు చేయకపోవడం, తరుగు తీయడంతో రైతులు ఆందోళనలు కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. తిరిగి వర్షానికి ధాన్యం తడవడంతో మరోసారి రైతులు నష్టపోనున్నారు. తుంగతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులకు ఇండ్లు, దుకాణాల పైకప్పులు ఎగిరి పడ్డాయి. ఇళ్లలోని చెట్లు నేలకొరిగాయి. మద్దిరాల మండలంలో రోడ్డుకు అడ్డుగా చెట్లు పడిపోగా రాకపోలకు అంతరాయం కలిగింది. నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను సరిచేసే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఎక్కువగా నాగారం మండలంలో 55.8 మి.మీ వర్షపాతం నమోదైంది. రోజు రోజుకు ఎండ తీ వ్రత పెరుగుతుంది. 45 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నెల 25 నుండి రోహిణి కార్తె ప్రారంభం కానుంది. మరింత ఉష్ణోగ్రతలు పెరిగి ఈదురుగాలులు, అకాల వర్షాలు కురిసే అవకాశం లేకపోలేదు. ఈ క్రమంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని ఆరు మండలాల్లో గాలి వాన భీభత్సం సృష్టించగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని భాదితులు కోరుతున్నారు. అకాల వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఆరు మండలాల్లో గాలి వాన భీభత్సం సృష్టించగా పలు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిన నేపథ్యంలో వెంటనే మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, లారీల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలో రావటం ఖాయం : జానారెడ్డి

**గుర్రంపోడ్, మే 21, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం ఖాయమని మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మక్కపల్లి గ్రామపంచాయితీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీతో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవానికి న్యాయం జరిగిందని నేటికి రైతులకు రుణమాఫీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమిని ఇస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటి వరకు వాటిపైన నిర్ణయం తీసుకోకపోవడం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు విషయంలో ఎలాంటి చిత్తశుద్ధి లేకపోవడం వల్లే నేటి వరకుధాన్యం కల్లాలోనే నిలువ ఉండిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా సైనికుల్లాగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నాయకులు అంతా సముష్టి కృషితో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరము ఇటీవల గుర్రంపోడ్ గ్రామపంచాయితీ చెందిన తగుళ్ళ లక్ష్మమ్మ ప్రమాదవశాత్తు మరణించడంతో ఆమె కుటుంబానికి రెండు లక్షల బీమా చెక్కును ఆయన అందజేశారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు తగుల సర్వయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, జాలచిన సత్తయ్య యాదవ్, నాయకులు ఎంపిటిసి కుప్పరాములుగౌడ్, చలమల జగదీశ్వర్‌రెడ్డి, సూదిని జగదీశ్వర్‌రెడ్డి మాజీ సర్పంచ్ లెక్కల అశోక్ రెడ్డి, బైరెడ్డి విజయకుమార్, వడ్డగోని యాదగిరి గౌడ్, ఎస్సీ సెల్ నాయకులు బొడ్డు కిరణ్, మేడి సైదులు, మాచిన చిన్న వెంకటరెడ్డి, గోవిందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయం : మండలి చైర్మన్ గుత్తా

**చౌటుప్పల్, మే 21 ప్రభాతవార్త**

రాజదానికి సమీపంలో ఉంటూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో అత్యాధునిక పరికాలతో దంతవైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి మంచికంటి మల్టీ స్పెషాలిటీ దంతవైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులతో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలతో తక్కువ ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందించి ఈ ప్రాంత ప్రజల ఆధరాభిమానాలను చూరగొనాలని ఆయన యువ డాక్టర్ మంచికంటి వెంకటేష్, మంచికంటి రాజేశ్వర్‌లకు సూచించారు. సొంత గ్రామంలో ఆధునిక హంగులతో ఆస్పత్రిని ఏర్పాటు చేయడం పట్ల వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి పరమేష్, బొడిగె బాలక్రిష్ణ, ఆస ్పత్రి యాజమాన్యం మంచికంటి భాస్కర్‌గుప్తా, మంచికంటి ప్రమీల తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు

(మొదటి పేజీ తరువాయి..)

ఓపిక వహిస్తే అన్నింటిని తామే కొనుగోలు చేస్తామన్నారు. మండలంలో ప్రస్తుతం ఏడు ప్రదేశాల్లో కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, ఇప్పటివరకు 50% వరకే కోతలు కోసి వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చినయ్ ఇంకా రావాల్సింది 50% వరకు ఉందని అని సెంటర్ ఇంచార్జ్ సీఈవో బాల్‌రెడ్డి తెలిపారు. రైతులతో మాట్లాడుతూ ఫిబ్రవరి,మార్చిలో వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తే సమస్యలు పరిష్కారం కావని, అధికారులకు సహకరించి కొనుగోలు అయ్యే విధంగా చూసుకోవాలని సూచించారు. పిఏసిఎస్ సెంటర్లో ఇచ్చిన 1010 రకం వడ్లను మాత్రమే కొన్నట్లయితే మిల్లర్స్ దగ్గర సమస్య వచ్చి ఉండేది కాదని, అయినప్పటికీ పది నుంచి పదిహేను రోజుల్లో కొంచెం ఆలస్యమైనా తప్పనిసరిగా ప్రతి గింజలు కొనుగోలు చేస్తామని, ఇప్పటివరకు మార్కెట్లో 15 వేల బస్తాలు సుమారుగా 6000 క్వింటాళ్ల వరకు ఉన్నాయని, వీటన్నింటినీ మిల్లర్స్‌తో సర్దుబాటు చేసి కొనేలా చేస్తామని రైతులకు తెలిపారు. హమాలీకి 45 రూపాయలు ఫిక్స్ చేయడం జరిగిందని, అంతకు పైబడి వారికి ఎలాంటి వడ్ల గింజలు రైతులు పెట్టాల్సిన పనిలేదని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట డిటిసిఎస్ హనుమంత్, శ్రీనివాస్‌గౌడ్,మండల తహశీల్దార్ కుందేటి చంద్రశేఖర్, ఆర్ఐ గోపరాజు, సిఈఓ బాల్‌రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో గుడిసెలు

(మొదటి పేజీ తరువాయి..)



గుడిసెలు వేసి ఆ క్రమణలకు పాల్పడ్డారు. సుమారు 200 మందికి పైగా నిరుపేదలు మూకుమ్మడిగా తరలివచ్చి రాత్రికి రాత్రే గుడిసెలు వేశారు. ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్‌చేస్తూ గత మూడు నెలలుగా స్థానిక ప్రధాన కూడలి వద్ద నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. వివిధ ప్రజా సంఘాలు, విపక్ష పార్టీల నేతలు వీరి ఆందోళనకు మద్దతు తెలిపారు. ప్రజాప్రతినిధులకు, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్‌లకు పలుమార్లు వినతిపత్రాన్ని అందజేశారు. దీక్షలు చేపట్టినా, వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన లభించకపోవడంతో విసుగెత్తి ఈ ఆక్రమణలకు పాల్పడ్డారు. 243, 244 సర్వే.నెంలలో సుమారు 6 ఎకరాల ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిని ఆక్రమించుకున్నారు. 2018 సంవత్సరంలో కూడా ఇదే భూమిలో గుడిసెలు వేసి ఆ క్రమించినా జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు అప్పటి తహసిల్దార్ భారీ ఎత్తున పోలీస్ సిబ్బందితో ఆ స్థలాన్ని ఖాళీ చేయించి పలువురిపై కేసులు నమోదు చేశారు. కోర్టు వివాదంలో ఉన్న ఈ రెండు సర్వేనెం.లలో భూమి విషయం ఎటూ తేలకముందే మరోసారి పేదలు గుడిసెలు వేయడంపై పట్టణంలో చర్చనీయాంశమైంది. ఈ ఆక్రమణలపై అధికారులు ఏ విధమైన చర్య లు తీసుకుంటారోనని స్థానికులు గమనిస్తున్నారు.

# మండలంలో నిరుపయోగంగా పశువుల నీటి తొట్లు

## మరమ్మత్తులు జరిపించాలని రైతుల డిమాండ్

*నడిగూడెం, మే 21 (ప్రభాతవార్త)*

తీవ్ర కరువు కాటకాలు ఏర్పడిన సమయంలో పశువులకు తాగు నీటి సమస్య లేకుండా చూసేందుకు గాను గ్రామాల్లో నీటి తొట్లను నిర్మించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం హయాంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ నీటి తొట్లను గ్రామాల్లో నిర్మించడం జరిగింది. వీటి నిర్మాణం చేపట్టి రెండు దశాబ్దాలు గడిచింది. సరైన నిర్వహణ లేక పట్టించుకునే నాధుడూ కరువ వడంతో నిరుపయోగంగా ఉ ంటున్నాయి. పారిశుద్య వారోత్సవాలు నిర్వహించినప్పుడల్లా శుభ్రం చేసి వదిలేస్తున్నారు. ఆ తరువాత చెత్త, చెదారాన్ని వాటిల్లో పడేస్తున్నారు. దీంతో నీటి తొట్ల నిర్మాణ లక్ష్యం దెబ్బతింటుంది. మండలంలోని ప్రతి గ్రామంలో ఒకటి నుండి రెండు నీటి తొట్లు నిర్మించారు. ఒకటి, రెండు చోట్ల మినహాయిస్తే మిగిలిన గ్రామాల్లో నిరుపయోగంగా ఉంటున్నాయి. కొన్ని తొట్లు దెబ్బతిన్నాయి.



వాటిల్లో నీరు నింపినప్పటికీ వృధాగా పోతున్నాయి. నీరు నిల్వ ఉండడం లేదు. ప్రస్తుతం పారిశుద్య వారోత్సవాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఈ నెల 23 వరకు ఈ వారోత్సవాలు జరగనున్నందున అధికారులు గ్రామాల్లో పర్యటించి నీటి తొట్ల వివరాలను సేకరించి మరమ్మత్తులు జరిపించి వినియోగం లోకి తీసుకువస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో పశువుల దాహార్తిని తీర్చాలంటే నీటి తొట్లను వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. వర్షాకాలంలో సైతం తొట్లలో వర్షపు నీరు చేరి పాకుడు పడుతుంది. శుభ్రం చేయకపోవడంతో అధ్వాన్న స్థితికి చేరి నీటి తొట్లు దెబ్బతింటున్నాయి. పూర్తి స్థాయిలో దెబ్బతినక ముందే మరమ్మత్తులు జరిపించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*కోదాడ టౌన్, మే 21 (ప్రభాతవార్త)*



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని ఆదివారం కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు బాగ్దాద్ ఆధ్వర్యంలో స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి గజమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, డాక్టర్ వహీద్, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, కాంపాటి శ్రీనివాస్, సైదిబాబు, ఖాయిజాన్‌అలీ, గునుగుంట్ల సాయి, ముస్తఫా, చిత్తలూరి శివయ్య, రవినాయక్, దావల్, దాదావలీ, గాలి శ్రీను, శోభన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపిదే అధికారం

*నడిగూడెం, మే 21 (ప్రభాతవార్త)*





రాష్ట్రంలో రానున్న శాసనసభ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని మండల బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బందారు శోభారాణి అన్నారు. మండలంలోని రత్నవరం గ్రామంలో 285, 286 బూత్‌లలో ఆదివారం వాల్ పెయింటింగ్‌తో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందేలా చూస్తున్నామన్నారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. తెలంగాణలో బిజెపి గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

*మునగాల, మే 21 (ప్రభాతవార్త)*



రాజీవ్ గాంధీ ఆశయసాధన కోసం కార్యకర్తలంతా కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య, సామ్యూల్, ఎండి రషీద్, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు బోసు, గ్రామశాఖ అధ్యక్షుడు ఈదారావు, గంగుల హరిబాబు, కాసర్ల వెంకట్, నూక రంగయ్య, శ్రీనివాస్‌గౌడ్, గోపి, వీరస్వామిగౌడ్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల ఉగ్రనరసింహ స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

*కోదాడ రూరల్, మే 21 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని యర్రవరం గ్రామంలోని బాల ఉగ్రనరసింహ స్వామి దేవాలయంలో పాత కమిటీతో పాటు కొత్త కమిటీని కూడా ఆదివారం గ్రామ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, మాజీ సర్పంచ్ బాషబోయిన భాస్కర్‌రావుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీలో సుమారు పాత, కొత్త కలిపి 65 మంది సభ్యులతో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నలజాల జగన్నాధం ఆధ్వర్యంలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కళేబరాలను తొలగించాలి

*మునగాల, మే 21 (ప్రభాతవార్త)*

రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడిన పశువుల కళేబరాలను తొలగించాలని పలువురు కోరుతున్నారు. మునగాల, మండల పరిధిలోని పలు గ్రామాల్లో 65వ నెంబర్ జాతీయ రహదారి వెంబడి ఉన్న పలు గ్రామాల్లో పశువులు ప్రమాదాల బారిన పడి మృతి చెందితే వాటి కళేబరాలు రహదారుల వెంట కుళ్లిపోయి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, పంచాయితీ పాలకవర్గాలు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. జాతీయ రహదారి వెంట ప్రమాదాలకు గురై మృతి చెందిన పశువుల కళేబరాలను తొలగించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన పశువుల కళేబరాలు కుళ్లి పోయి పురుగులు పట్టినా తొలగించకపోవడంతో పలు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ప్రయాణీకులు దుర్వాసన తట్టుకోలేక ఒక్కసారిగా ఊపిరాడని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే రహదారి వెంట కొంత మేరకు పక్కన వేయకపోవడంతో తిరిగి వాహనదారులు వాటిని ఢీకొడుతూ మరోసారి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి వెంట ఉన్న గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి పశువుల కళేబరాలను తొలగించి ఇబ్బందులు తీర్చాలన్నారు.

## శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో అల్పాహారం, పండ్లు పంపిణీ

*కోదాడ రూరల్, మే 21 (ప్రభాతవార్త)*



వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో ఆదివారం తూములూరి నర్సింహారావు, పద్మావతిల కుమారుడు, కోడలు ఎన్ఆర్ఐ తూములూరి వెంకట దత్త వంశీ, అలేఖ్యల వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో పిల్లలకు అల్పాహారం, అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ మాట్లాడుతూ వంశీ తాను అమెరికాలో ఉన్నా మాతృభూమి మీద మమకారంతో వివాహ వార్షికోత్సవం సందర్భంగా అనాథ పిల్లలకు ఆసరా అందించడం మిక్కిలి సంతోషకరమన్నారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఉపాధ్యక్షులు పత్తి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 23, 24 తేదీల్లో బస్‌పాస్ మేళా

*కోదాడ టౌన్, మే 21 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ పట్టణ, పరిసర ప్రాంత గ్రామాల్లో ఈ నెల 23, 24 తేదీల్లో టిఎస్ఆర్‌టిసి కోదాడ డిపో వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్ పాస్ మేళా శిబిరం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. 50 శాతం రాయితీపై వికలాంగులకు సీజన్ బస్‌పాస్ అందజేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మసీదుగూడెంలో నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెల తాడు అపహరణ

*చౌటుప్పల్, మే 21 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామంలో ఇంటి బయట నిద్రిస్తున్న ఓ మహిళ మెడ నుంచి సుమారు నాలుగున్నర తులాల బంగారు పుస్తెల తాడును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకెళ్లిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మసీదుగూడెంకు చెందిన పిసాటి నర్సిరెడ్డి తన భార్య సులోచనతో కలిసి వేసవి కాలం కావడంతో ఆరు బయట నిద్రిస్తున్నారు. సుమారు రాత్రి 2.30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. ఆరుబయట వరండాలో నిద్రిస్తున్న సులోచన మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును బలవంతంగా గుంజుకుని పారిపోయారు. దీంతో ఆమె మెడకు గాయమైంది. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో నర్సిరెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*సంస్థాన్‌నారాయణపురం, మే 21 (ప్రభాతవార్త)*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జక్కిడి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో రాజీవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అక్బర్ అలీ, మందుగుల బాలక్రిష్ణ, చిలువేరు నర్సింహా, విజ్ఞేష్, యూసుఫ్ ఖాన్, మినుగు గోపాల్, రమేష్, దుర్గం వెంకటేశం, జక్కల శ్రీశైలం తదితరులున్నారు.

# వివాదాలకు చేరువవుతున్న మర్రిగూడ మండల కాంగ్రెస్ వర్గపోరు

*మర్రిగూడ, మే 21 ప్రభాతవార్త*

మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలు ఒక్కసారిగా తారాస్థాయికి చేరుకుంటున్నాయి. మునుగోడు ఉప ఎని ్నకల అనంతరం కాంగ్రెస్ పార్టీలో చెలమల కృష్ణారెడ్డి వర్గీయులు, పాల్వాయి స్రవంతిరెడ్డి వర్గీయులుగా మండల కేంద్రంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సమాచారం. మండల పార్టీ అధ్యక్షుడిగా బిసి సామాజిక వర్గానికి చెందిన ముద్దం నర్సింహగౌడ్ నియామకం పట్ల కొంత మంది అసంతృప్తికి గురయ్యారు. గత రెండు నెలల క్రితం డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ నియామక పత్రాన్ని ముద్దం నర్సింహగౌడ్‌కు అంజదేశారు. అదే విధంగా అసమ్మతి వర్గీయులు అగ్రవర్గానికి చెందిన కొంత మంది కలిసి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల జగన్‌మోహన్‌రెడ్డిని అధిష్టానం కోరిక మేరకు కమిటీ ఏర్పాటు చేసి అధ్యక్షులుగా ఎన్నుకుని పత్రాన్ని అందజేసినట్లు తెలిసింది. అయితే ఈ నెల 21న మండల కేంద్రంలో జగన్‌మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అని ఒక పత్రికా ప్రకటన చేశారు. అయితే అధికారకంగా తనకు డిసిసి నియామకం ఉన్నదని ఇతరులు అధ్యక్షులు ఎలా అవుతారని ముద్దం నరసింహగౌడ్ ముందుకు వచ్చారు. మండలంలో రెండు వర్గాలుగా నేనంటే నేనడంతో కార్యకర్తలు, నాయకులు డైలమాలో పడ్డారు. ఈ సందర్భంలో బిసి నాయకుడిగా తనను అణగదొక్కేందుకు అగ్రనాయకులు మొదటి నుండి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ముద్దం నర్సింహగౌడ్ వాపోతున్నారు. అదే విధంగా అధిష్టానం ఆదేశాల మేరకే మండల కేంద్రంలో కమిటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. మేకల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి తనకే దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొని ్న సంవత్సరాలుగా అగ్రవర్ణ నాయకులే మండలంలో చెలామణి అవుతూ బీసీలను, ఎస్సీ, ఎస్టీలను ఎదగనివ్వకుండా అడ్డుకుంటున్నారని బిసి కులాలకు చెందిన పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి తీర్థం పుచ్చుకోవడంతో మండలానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు పార్టీలో ఉంటూ ఆయనకు పరోక్ష మద్దతు తెలిపారు. ఈ విషయమై జిల్లా, రాష్ట్ర అగ్రనాయకులు స్పందించి సమస్యను కొలిక్కి తీసుకురాక పోతే మండలంలో పార్టీ రెండు ముక్కలయ్యే ప్రమాదం ఉందని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మర్రిగూడ ప్రభాతవార్త డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌ను వివరణ కోరగా పీసీసీ ఆదేశానుసారం డీసీసి చేతుల మీద అందజేసిన నియామక పత్రం అభ్యర్ధి మాత్రమే మర్రిగూడ మండల అధ్యక్షుడిగా కొనసాగుతారని అనధికారకంగా ఎవరికి వారు కమిటీలు ఏర్పాటు చేసుకుని ప్రకటించుకోవడం వంటివి చెల్లవని ఆయన స్పష్టంగా తెలిపారు.

## భాదితుల కుటుంబాలను విచారించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

*మర్రిగూడ, మే 21 ప్రభాతవార్త*



అకాల వరా ్షనికి మండలంలోని మేటిచందాపురం గ్రామంలో ఆగమాఘమైన పరిస్థితులను, ధ్వంసమైన ఇళ్లను ఆదివారం తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు, నామాపురం ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్, సర్పంచ్ ప్రసన్న రవి విచారణ నిర్వహించారు. చలిచీమల వజ్రమ్మ, గిరి యాదయ్య, లఫంగి పార్వతమ్మ, గిరి విష్ణు, చేపూరి సుధాకర్, ఏరుకొండ రాములుకు చెందిన ఇళ్లు కూలిపోవడంతో విచారణ చేపట్టారు. అనంతరం భాదితులతో తహసీల్దార్ మాట్లాడుతూ తక్షణ పునరావాసం కోసం సంబంధిత ఆధార్ కార్డులతో ధరఖాస్తు చేసుకున్నట్లయితే ప్రభుత్వం నుండి తగు సహాయం అందజేయనున ్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌నాయక్, నాయకులు లఫంగి భిక్షం తదితరులు ఉన్నారు.

## భాదితుల పట్ల ఎంపిటిసి ఔదార్యం

*మర్రిగూడ, మే 21 ప్రభాతవార్త*



మేటిచందాపురం అకాల వర్షాలకు నేలమట్టమైన ఇళ్ల భాదితులను ఓదార్చి నిత్యావసర సరుకులు, బియ్యాన్ని, కూరగాయలు గ్రామ ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్ తక్షణ సహాయం కింద ఆదివారం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. తక్షణం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో భాదితులకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భాదితులలో చలిచీమల వజ్రమ్మ ఇళ్లు కూలి పోయిన ఘటనలో గాయపడడంతో వెంటనే ఆమె ఆసుపత్రికి తరలించారు. ప్రకృతి ప్రభావాన్ని ఓర్చుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. భాదితులకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట గ్రామ పెద్దలు లఫంగి భిక్షం, ఏర్పుల యాదయ్య తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రికి డిండిలో ఘనస్వాగతం

*డిండి, మే 21 ప్రభాతవార్త*



నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్లమెంట్ ప్రభాస్ యోజన కార్యక్రమం కింద రెండు రోజులపాటు జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జి, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే ఆదివారం డిండి మండలకేంద్రానికి చేరుకున్నారు. ఈసందర్భంగా పలువురు బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వాగతం పలికిన వారిలో బిజెపి జిల్లా నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, దేవరకొండ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, జిలా ్ల నాయకులు లాలునాయక్, కల్యాణ్‌నాయక్, సింకార్ సైదా, గాయాల రాఘవేందర్, వావిళ్ల అంజి పాల్గొన్నారు.

## ఘనంగా నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

*నల్లగొండ టౌన్, మే 21 ప్రభాతవార్త*



పట్టణంలో గల శివరాంనగర్‌లో గల శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింద. నవగ్రహాల దాత రిటైర్డ్ సీఐ నలమాద లింగయ్య, రాంబాయి దంపతుల సహకారంతో అర్చకులు అర్వపల్లి రాంబాబు, గుడిపూడి మాధవాచార్యులు వేదమంత్రాలుల, మంగళవాయిద్యాల నడుమ నవగ్రహ ప్రతిష్టాపన ప్రథమాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహం, రత్నబీజ యంత్రస్థాపన, శాంతి హోమం, గోదర్శనం, మహా పూర్ణాహుతి, వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదం, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు నల్లమాద శ్యాంసుందర్ శిరీష, హితేందర్ జ్యోతి, ఆలయ పూజారి సొల్లేటి శ్రీనివాసచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ బిళ్లకంటి ద్రోణాచారి, మాజీ చైర్మన్ గాదరి రామచంద్రయ్య, కమిటీ సభ్యులు బాతుక సత్తయ్య, మార్గం ఉపేందర్, వెంపటి సంధ్య, ముప్పవరం బ్రహ్మాచారి, కంచనపల్లి చంద్రశేఖర్, బంగారు శ్రీనివాసచారి, మారోజు నాగేశ్వరరావు, శంకర్‌రావు, రాపర్తి వీరయ్య, చైతన్య, పోలోజు వెంటేశ్వర్లు, నగేష్ చారి, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*నల్లగొండ టౌన్, మే 21 ప్రభాతవార్త*



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక విటి కాలనీలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొని యాడారు. రాజీవ్ గాంధీ ఆశ యాలను సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మళ్ల మోహన్‌రెడ్డి, గాలి నాగరాజు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీవోఏల సమ్మె

*నాంపల్లి, మే 21 ప్రభాతవార్త*



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీవోఏలు మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 34వ రోజు కొనసాగింది. తమ నా ్యయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 34 రోజులుగా సమ్మె చేస్తున్నా కనీసం ప్రభుత్వం స ్పందించకపోవడం శోచనీయమని సంఘం నాయకులు పేర్కొంటున్నారు. నెలకు కనీస వేతనం రూ. 26 వేలు, రూ. 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని సెర్ప్ నుండి ఐడి కార్డులు అందించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సమ్మె చేస్తున్నా కనీసం ప్రభుత్వం స ్పందించకపోవడం శోచనీయమన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు సైదాబేగం, ఫర్హాన, సంతోష, శ్రీలత, జానకి, కళ్యాణి, లక్ష్మమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు చర్లగూడ గ్రామస్తులకు ఆర్‌అండ్‌ఆర్ చెక్కుల పంపిణీ

*మర్రిగూడ, మే 21 ప్రభాతవార్త*

శివన్నగూడ(చర్లగూడ రిజర్వాయర్ ముంపు భాదితులకు) చర్లగూడ భాదితులకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన చెక్కులను నేడు అందజేస్తున్నట్లు తహసీల్దార్ దేవులపల్లిత వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని 234 మంది నిర్వాసితులకు ఈ చెక్కులను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులంతా మండల కేంద్రంలోని విజయ గార్డెన్‌లో జరిగే చెక్కుల పంపిణీకి హాజరు కావాలని కోరారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*మర్రిగూడ, మే 21 ప్రభాతవార్త*



రాజీవ్ గాంధీ ఆశయసాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముగ్దం నర్సింహగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ మేకల జగన్‌మోహన్‌రెడ్డి, పొనుగోటి విజయరావు, అనిల్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిరపంగి శ్రీనివాస్, గుమ్మకొండ రఘునందన్‌రెడ్డి, మాదగోని కృష్ణయ్య, కారంగు నర్సింహగౌడ్, జీవన్, నాగార్జున, పంతంగి సుధాకర్, రామ్‌రెడ్డి, లఫంగి యాదయ్య, రవీందర్‌రెడ్డి, కాటగోని కృష్ణయ్య, దాసరి నరసింహా, సత్తయ్య, మల్లయ్య, సురిగి రమేష్, కారింగ దేవేందర్, వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సవర్లచ్చమ్మ తల్లి అనుగ్రహముతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి





## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**మోతె, మే 21, ప్రభాతవార్త:**

సవర్లచ్చమ్మ తల్లి అనుగ్రహముతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మోతె మండలంలోని కర్కాయాలగూడెం గ్రామంలో సవర్లచ్చమ్మ తల్లి పంగడ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన ఉండాలని దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని ఆ తల్లిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సబ్యులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, యువత అధ్యక్షులు పాషా, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, గుండాల గంగులు, వాసంశెట్టి రమేష్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పలుసు మల్సూర్, మిక్కిలినేని సతీష్, డాక్టర్ మల్లికార్జున్,కారింగుల శ్రీనివాస్‌గౌడ్, సోమిరెడ్డి నర్సిరెడ్డి, రాంమూర్తి, మధుసుదన్‌రెడ్డి, గుండాలవీరస్వామి, మాజీ ఎంపీటీసీ ఉపేందర్, గుండ్ల శ్రీను, ప్రభాకర్‌రెడ్డి, పిట్టల నగేష్, టీఆర్ఎస్ నాయకులు, కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆత్మకూర్‌ఎస్, మే 21, ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతర్లపాడు గ్రామం 1992, 93 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సీనియర్ తూడి జనార్ధన్ అద్యక్షతన నిమ్మికల్‌లోని దండు మైసమ్మ వద్ద ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీచర్లు యాదగిరి, మోసం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం విద్యార్థులకు చదువు చెప్పిన కృతజ్ఞతలతో గుర్తుపెట్టుకుని మమ్ములను ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి అవకాశం మళ్లీ మళ్లీ రాదని అన్నారు. గతంలో చదువుకోవాలంటే ఎంతో కష్టనష్టాలతో కూడుకున్నదని అలాంటిది ప్రతి విద్యార్థి చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదిగి ఒక్కొక్క రంగంలో రాణిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తంగిళ్ల నరేందర్‌రెడ్డి, శెట్టి వీరశేఖర్,



దామనూరు శంకర్, టంగుటూరు బాబురావు, ఆరెంపుల సైదులు, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల మురళి, నీలం కృష్ణయ్య, నీలం రంగయ్య, తోట రవి, జానయ్య, మద్రు శశిదర్, రావుల శ్రీరాములు, రామనర్సయ్య, పిట్టల మురళి, ఇరుమయ్య, గుంటూరు బాలస్వామి, నామాల జానకిరాములు, వెంకటేశ్వర్లు, తంగేళ్ల ప్రభావతి, మద్రు శ్రీదేవి, మందడి విజయ, కే. సరోజ, జోత్స్న, శోభ, జి సరోజ, కె. కవిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంతాపం

**పెన్‌పహాడ్, మే 21, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అనాజిపురం గ్రామానికి చెందిన దంపతులు ఎల్కచర్ల నాగరాజు సుధారాణి దంపతుల మృతి పట్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆదివారం పార్దివ దేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాడ సానుబూతిని తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేశారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

**పెన్‌పహాడ్, మే 21, ప్రభాతవార్త:**



స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో మండల పార్టీ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు మాట్లాడుతూ దేశంలో రాజీవ్‌గాంధీ పరిపాలనలోనే పేదలకు, బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగిందని అన్నారు. అనంతరం పేదలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దపోలు వెంకటేశ్వర్లు, దొంగరి సైదులు, కత్తి రవీందర్, దరావత్ రవీందర్‌నాయక్, ఆర్తి కేశవులు, బిట్టు వీరయ్య, దొంగరి వెంకటేశ్వర్లు, దొంగరి జనార్ధన్, శ్రీనివాస్, బూక్య సందీప్, రాతోడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దంపతుల మృతి పట్ల బీఆర్ఎస్ నాయకుల సంతాపం

**పెన్‌పహాడ్, మే 21, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అనాజిపురం గ్రామానికి చెందిన యర్కచర్ల నాగరాజు సుధా దంపతులు హైదరాబాద్‌లో నివాసం ఉంటూ గత రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోనే ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా మృత దేహాలను గ్రామంలోని వారి స్వగృహానికి తీసుకురావడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. ఆదివారం ఎంపీపీ నెమ్మాది బిక్షం మృత దేహాలను సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ మట్టపల్లి బిక్షమమ్మ, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, అనంతారం, సింగారెడ్డి పాలెం, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, షేక్ షరీప్, మండల యూత్ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, గంగారపు శ్రీనివాస్, లక్కపాక సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి వేడుకలు

**ఆలేరు, మే 21, ప్రభాతవార్త:**



భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని ఆదివారం రోజున స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, డీసీసీ మహిళా అధ్యక్షులు నీలం పద్మ, సీనియర్ నాయకులు యాదగిరి, ఎస్సీసెల్ స్టేట్ కన్వీనర్ నీలం వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ జైనుద్దీన్, సత్యం సెట్, సంగపాక పూర్ణచెందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేంద్ర యువసేన క్రికెట్ టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు, మే 21, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపల్ పరిధిలో ఈ నెల 27 నుండి జరిగే గొంగిడి మహేంద్ర యువసేన క్రికెట్ టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని టోర్నమెంట్ ఆర్గనైజర్ జూకంటి వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే టోర్నమెంట్‌ను స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ఆరవణంలో నిర్వహిస్తామని, పాల్గొనదలుచుకున్న అభ్యర్థులు 8919684514 గల నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, కుతాటి అంజన్‌కుమార్, ఎండి ఫయాజ్, మండల రాంమూర్తి, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ

**ఆలేరు, మే 21, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటకు చెందిన కుళ్ల సత్తయ్య కుమారుడు శ్రీదర్ మానస వివాహం స్థానికి ఇమ్మిడి నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రోజున జరిగిన వివాహంకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, పలువురునాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో కుళ్ల బుచ్చయ్య, కుళ్ల పెద్ద సిద్దులు, నర్సింహులు, పూజారి శ్రీనివాస్, జూకంటి ఉప్పలయ్య, కర్రే అజయ్, పర్రె రమేష్, జహంగీర్, ఉట్కూరి సురేస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్నుభాయ్ రెండో వర్ధంతి

**ఆత్మకూర్‌ఎస్, మే 21, ప్రభాతవార్త:**



సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సబ్యులు అమరుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ రెండో వర్ధంతి సందర్భంగా ఆత్మకూర్ ఎస్ తుమ్మల పెన్‌పహాడ్‌లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కాలచక్రంలో జన్నుబాయ్ మరణించి రెండు సంవత్సరాలు అవుతుంది. జలగం జానకిరాములు జనంతో కలిసి పీడిత జన రక్షకుడిగా పోలీసులు పెత్తందార అష్టదిగ్బంధాలను చేదించి పీడిత జననేతగా ఉద్యమ చరిత్రలో నిలిచాడు అన్నారు. ఒకవైపు అనారోగ్యం మరోవైపు రాజ్యం భూస్వాముల తీవ్ర నిర్భందంతో దశాబ్దాలపై అజ్ఞాతంలో ఉండి ఉద్యమాలకు నాయకత్వం వహించాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పోతురాజు, ప్రతాప్, పిట్టల లింగయ్య, వరికుప్పల మల్లయ్య, బాదే రాములు, వరికుప్పల మంగమ్మ, మేకల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

తిరుమలగిరి 21 ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాల్టీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో రాజీవ్ గాంధీ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు గుడిపాటి నర్సయ్య మాట్లాడుతూ భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని యువకులు అన్ని రంగాల్లో ఎదగాలని ప్రోత్సహించిన గొప్ప ప్రధాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి మైనార్టీ సెల్ చైర్మెన్ హఫీజ్, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దూపటి మల్లయ్య, సోమనర్సయ్య, మండల కాంగ్రెస్ నాయకులు మల్లయ్య, వీరేష్, గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి లింగన్న, నాయిని కృష్ణ, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు నర్సింహ్మా, సుధాకర్, ఉపేందర్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## యుగేందర్‌పై దాడిపై బిఎస్‌పి నిరసన

తిరుమలగిరి 21 ప్రభాతవార్త



తిరుమలగిరిలో అడ్వకేట్ యుగేందర్‌పై ఎమ్మెల్యే అనుచరుల దాడికి నిరసనగా ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బిఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య అధ్యక్షతన బిఎస్పీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొంగరి అరుణ్ క్విన్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వ్యక్తులపై రౌడీషీట్ ఓపెన్ చేసి పిడి యాక్ట్ పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనితారెడ్డి, రాష్ట్ర మహిళ కన్వీనర్ నర్రా నిర్మల, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్, జిల్లా అధ్యక్షులు బుడిగె మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు దశరథ, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్, నల్గొండ జిల్లా అధ్యక్షులు పూదూరి సైదులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యుగేందర్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

తిరుమలగిరి 21 ప్రభాతవార్త



న్యాయవాది యుగేందర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోని భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తిరుమలగిరి ఎస్ఐ శివకుమార్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి చేసిన వారు ఎంతటి వారైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పిసిసి సభ్యులు గుడిపాటి నర్సయ్య, ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ ఇన్‌చార్జి కందుకూరి సోమన్న, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కడెం లింగయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి సైదులు, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి బోడ సునిల్, బిఎస్పీ మండల అధ్యక్షులు మల్లేపాక కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, కందుకూరి శ్రీను, పేరాల వీరేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## న్యాయవాది యుగంధర్‌పై దాడి హేయమైన చర్య

తుంగతుర్తి 21 ప్రభాతవార్త



న్యాయవాది దళిత నాయకుడు యుగంధర్‌పై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని అఖిలపక్ష నాయకులు అన్నారు. ఈ మేరకు యుగంధర్‌పై దాడిని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరిలో అఖిలపక్ష నాయకులతో సమావేశం అనంతరం కారులో ఇంటికి వెళ్తున్న దళిత నాయకుడు అడ్వకేట్ యుగంధర్‌పై కాపు కాచి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అనుచరులు దాడి చేయడం అమానుషమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ దళితులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడై ఎమ్మెల్యే దళితుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి మరిచి అధికార దుర్వినియోగంతో స్వలాభం కోసం అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు సంపాదించాడని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. యుగంధర్‌పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ముక్త కంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు పాల్వాయి సూరయ్య, సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, విపక్షాల నాయకులు అన్నారం గ్రామ సర్పంచ్ అనోక్, వీరమల్లు, రమేష్, శ్రీనివాస్, అజయ్‌కుమార్, దేవరాజ్, ముత్తయ్య, ఎన్ఎస్‌యుఐ నాయకులు నాగరాజు, నరేష్, కొండగడుపుల శ్రీనివాస్, శివ, నవీన్, సుధాకర్, అంజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షులుగా బద్దం యాదగిరిగౌడ్

అర్వపల్లి 21 ప్రభాతవార్త



మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా బద్దం యాదగిరిగౌడ్, ఉపాధ్యక్షులుగా పిట్టల వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల వెంకన్న గౌడ్, సహాయ కార్యదర్శిగా ఉయ్యాల అంజయ్య గౌడ్, మెల్లబోయిన నర్సయ్య గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల అంజయ్య గౌడ్, ఉయ్యాల రాము గౌడ్, సాయి గౌడ్, రవి గౌడ్, జాని గౌడ్, సుందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, నాగరాజు గౌడ్, భిక్షం గౌడ్, శ్రవణ్ గౌడ్, శ్రీరాములు గౌడ్, సైదులు గౌడ్, లింగయ్య గౌడ్, కిష్టయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## గాలి వానకు లేచిపోయిన ఇంటి పైకప్పును పరిశీలించిన తహసీల్దార్

నాగారం 21 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని శనివారం గాలి వాన బీభత్సం సృష్టించింది. గాలి వాన దాటికి మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో తిగుళ్ల సోమయ్య ఇంటి పైకప్పు రేకులు లేచిపోయాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరిశీలించారు. పంచనామా నిర్వహించి జరిగిన నష్టాన్ని నివేదిక రూపంలో పై అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలో నాగారం బంగ్లా వసుధ రైస్ మిల్లు గోడ కూలిపోవడంతో పరిశీలించారు.

## గ్రంథాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన మందుల సామెల్

నాగారం 21 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామం ఎస్సీ కాలనీలో నిర్మించే గ్రంథాలయ భవనానికి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందుల సామేలు తన వంతు బాధ్యతగా రూ.15000 విరాళంగా అందించి గ్రంథాలయం కావాల్సిన స్టడీ మెటిరీయల్ కూడా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరాల యాదగిరి, కుమార్, వెంకన్న, రమేష్, అనిల్, అవిలిమల్లు తదితరులు ఉన్నారు.

## యుగంధర్‌పై ఎమ్మెల్యే అనుచరుల దాడి పిరికిపంద చర్య

నాగారం 21 ప్రభాతవార్త

అఖిలపక్ష నాయకుడు యుగంధర్‌పై తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అనుచరులు దాడి చేయడం పిరికిపంద చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుడుసు లింగయ్య అన్నారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లినరీ సభలో ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు అడిగినందుకు దాడి చేయడం సిగ్గు చేటని అన్నారు. ఎదురుగా నిలబడి తప్పు కాదని నిరూపించుకునే దమ్ము లేక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో రౌడి రాజకీయాలకు స్వస్తి పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటభిక్షం, నాతి వీరమల్లు, సోమన్న, పంది శీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

నూతనకల్ 21 ప్రభాతవార్త



స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాగ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాజీవ్ గాంధీ పరిపాలనలోనే పేదలకు బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్, విద్యాసాగర్, బద్రి, చారి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడిన వారికి పదవులు ఖాయం

నూతనకల్ 21 ప్రభాతవార్త



పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ పదవులు రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చెవిటి వెంకన్న యాదవ్‌ను నూతనంగా రెండవసారి ఎన్నుకోబడిన సందర్భంగా వారిని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, బండపల్లి సాగర్, బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్, ఉపేందర్‌రెడ్డి, బద్రి, కేశవచారి, అశోక్, క్రాంతి, లవకుశ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలకు దరఖాస్తు చేసుకోవాలి

కట్టంగూర్, మే 21 ప్రభాతవార్త

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో జూన్ 2న నిర్వహించనున్న రాజీవ్‌గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలకు నకిరేకల్ నియోజకవర్గంలోని యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు రెడ్డిపల్లి వీరస్వామి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్ర, తెలంగాణ ఉద్యమం, స్వాతంత్ర్య ఉద్యమం, జనరల్ నాలెడ్జ్ అంశాలపై నిర్వహించే ఆన్లైన్ పరీక్షల్లో పాల్గొని బహుమతులు పొందవచ్చని సూచించారు. 16నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు జూన్ 1వ తేదీవరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈక్విజ్ పోటీలో పాల్గొనాలనుకునే వారు ముందుగా 76618 99899 నెంబర్కు మిస్డ్‌కాల్ ఇచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్ వెబ్‌లింకు వస్తుందని, ఆ లింక్ ఓపెన్ చేసి అందులో వివరాలు నింపి సబ్మిట్ నొక్కాలని వివరించారు. జూన్ 2వ తేదీన ఆన్లైన్లో పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇందులో 60 ప్రశ్నలకు 60 మార్కులు గంట సమయం ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గం వారీగా బహుమతులు అందజేస్తారని ప్రకటించినట్లు తెలిపారు. క్విజ్ కాంపిటీషన్కు సంబంధించి ఏవైనా సందేహాలుంటే చరవాణిలో 81428 03456, 81429 03456 నెంబర్లను సంప్రదించాలని వీరస్వామి తెలిపారు. నియోజకవర్గ యువత మరియు విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెడ్డిపల్లి వీరస్వామి విజ్ఞప్తి చేశారు.

# అంధత్వ నివారణకే కంటి వెలుగు పరీక్షలు

డిండి, మే 21 ప్రభాతవార్త

సంపూర్ణ అంధత్వ నివారణకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తోందని మండలంలోని శాంతిగూడెం సర్పంచి చింతలపూడి ఇందిరాభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆమె శాంతిగూడెంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటిచూపు సమస్యతో బాధపడేవారు పరీక్షలు చేయించుకుని ప్రభుత్వం అందించే ఉచిత కంటి అద్దాలను పొందవచ్చునని తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక పరికరాలను సమకూర్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని, పేదలు తమతమ పనులలో నిమగ్నమై తమ కంటిసమస్యలను పరిష్కరించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ప్రజలవద్దకే వెళ్లి కంటిపరీక్షలు నిర్వహించివారి కంటి



సమస్యలను పరిష్కరించడంతోపాటు అవసరమైన మందులు, కంటిఅద్దాలు అందించాలనే ఉద్దేశ్యంతో కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, డాక్టర్ శైలి, ఎఎన్ఎం లక్ష్మి, వార్డుసభ్యులు లాలు, సాంబుడు, కంశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు

డిండి, మే 21 ప్రభాతవార్త



డిండి మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధానిగా దేశంలో కంప్యూటర్ యుగానికి ఆద్యుడని, ఓటర్ వయస్సును 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాలకు కుదించి దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చి గ్రామాలకు ఒక రూపు తీసుకొచ్చిన మహనుభావుడని కొనియాడారు. భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి ఎనలేని సేవలు అందించాడని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడవత్ మల్లేష్‌నాయక్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, పార్టీ నాయకులు బల్మూరి లక్ష్మయ్య, పీర్ మహమ్మద్, పోలం లక్ష్మణ్, ఆవుట మల్లేష్, బాల్మూరి సాయి, వెంకటయ్య, నూనె ప్రసన్నకుమార్, హరిచంద్, బలిమూరి కాషాన్న, ఎదుర్ల రామకృష్ణ, మాధమోని రాములు, రుద్ర శివ, కర్నాటి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి, జడ్పిటిసి

అర్వపల్లి 21 ప్రభాతవార్త



జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామ రైతు కో ఆర్డినేటర్ గుండె ఈశ్వర్ కూతురు లోకేశ్వరి నాగరాజుల వివాహ వేడుకల్లో ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్వి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సర్వయ్య, మండల నాయకులు రామలింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లంరాజు, సంపత్, కిరణ్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కట్టంగూర్, మే 21 ప్రభాతవార్త



సాందీపని ఉన్నత పాఠశాలకు చెందిన గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2002-03బ్యాచ్ వారు ఆదివారం ఘనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించి గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ 15సంవత్సరాల పదోతరగతి బ్యాచ్ మళ్ళీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పోగుల రాములు, రెడ్డిపల్లి సాగర్, నర్సిరెడ్డి, ప్రకాష్, శాలి, పద్మ, కళావతి, కానుగు లింగయ్య పాల్గొనగా పూర్వ విద్యార్థులు యరకల రాజేశ్వేరి, ముక్కముల ధనమ్మ, లింగంపల్లి నాగమణి, తుమ్మల కళ్యాణి, కొత్త రేఖ, పొడిచెట్టి సునీత, మేడి లత, దొంతం సునీత, కంచర్ల హరీష్, గుండు హరిబాబు, కొంపల్లి శ్రీను, నేరెమెట్ల అరవింద్, వస్త్రాపుల హనుమయ్య, గంజి ఆంజనేయులు, పోగుల రాజు, తాటి కిరణ్, వనం నాగరాజు, చెవిగోని సైదులు, బడుగు రాజ శేఖర్, మహమ్మద్ అంజాద్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఉపకార వేతనాలకు ఎంపిక

కట్టంగూర్, మే 21 ప్రభాతవార్త

2022-23 విద్యాసంవత్సరానికి జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్ పరీక్షలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌కుచెందిన ఐదుగురు 8 వ తరగతి బాలబాలికలు ఎంపికయ్యారని కట్టంగూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.జ్యోతి వెల్లడించారు. ఈమేరకు హెచ్ఎం అందించిన వివరాల ప్రకారం పవన్‌సూర్య, భవాని, చరణ్ మైనం శ్రీవల్లి, మేడి విజయశ్రీ ఎంపికయ్యారని, వీరికి ప్రతి సంవత్సరం రూ.12వేల ఉపకారవేతనాలు పొందుతారన్నారు. ఈసందర్భంగా వీరికి ప్రత్యేక శిక్షణను అందించిన ఎన్ఎంఎంఎస్ ఇన్‌చార్జి బి.చంద్రయ్య, ఇతర సబ్జెక్టు టీచర్లకు, హెచ్ఎం ఆర్.జ్యోతికి, విద్యార్థులను హైస్కూల్ ఎస్ఎంసి చైర్మన్ పెద్ది జయమ్మ అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# విఆర్ఎల క్రమబద్ధీకరణపై హర్షం

## సంఘం రాష్ట్ర కన్వీనర్ నార్ల శ్రీనివాస్‌ముదిరాజ్

కట్టంగూర్, మే 21 ప్రభాతవార్త



తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 23వేల మంది విఆర్ఎల సర్వీస్‌లను క్రమబద్ధీకరిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వెల్లడిస్తూ క్యాబినేట్‌లో నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ రాష్ట్ర విఆర్ఏ హక్కుల సాధన సమితి కన్వీనర్ నార్ల శ్రీనివాస్‌ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈసంద ర్భంగా ఆయన కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాము గత రెండున్నర సంవత్సరాలుగా నిరీక్షిస్తున్నామని, తమకు సిఎం నిర్ణయం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. తమ ఉద్యో గాలను క్రమబద్ధీకరించడంతోపాటు, అందరికి పేస్కేళ్ళు, అర్హులకు పదోన్నతులు కల్పించడంలాంటి ఎన్నో నిర్ణయాలు తీసుకోవడంపై ఆయన సిఎం కెసిఆర్‌కు, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు.

# సాంకేతిక విప్లవం ఘనత రాజీవ్‌దే

కట్టంగూర్, మే 21 ప్రభాతవార్త



దేశానికి సాంకేతిక విప్లవం తీసుకువచ్చిన ఘనత భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్‌లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళి ర్పించారు. అనంతరం చెరుకు యాదగిరి మాట్లాడుతూ దేశ సమైక్యతకోసం ప్రపంచదేశాల్లో భారత్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రధానిగా బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశాడన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్‌పార్టీ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, కాపుగంటి గోపి, ఐతగోని మల్లికార్జున్, పొడిచేటి సైదులు, కానుగు స్వామి, కాపుగంటి నరేష్, దగడ్ మధు, యర్కల శేఖర్, పాలకూరి అంజయ్య, ఐతగోని నర్సింహా, చిత్తలూరి రాజు, పాలకూరి వెంకన్న, ఐతగోని నగేష్, వల్లసందీప్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

డిండి, మే 21 ప్రభాతవార్త





జాతీయ రహదారి శ్రీశైలం-హైద్రాబాద్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతిచెందిన సంఘటన డిండి మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలోని ఉమ్మాపూర్‌నకు చెందిన కొత్తూరి బాలలింగం(60) పనినిమిత్తం డిండి మండలకేంద్రానికి తన టివిఎస్ వాహనంపై వచ్చి తిరుగు ప్రయాణమవుతుండగా యూటర్న్ వద్ద అటువైపు నుంచి వస్తున్న కారు టివిఎస్ వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బాలింగం తీవ్రంగా గాయపడగా కల్వకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈమేరకు మృతుని కుమారుడు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ దేరంగుల సైదులు వెల్లడించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఘనంగా రాజీవ్ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మే 21 (ప్రభాతవార్త)

రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో రాజీవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్థానిక సంస్థలకు నేరుగా నిధుల కేటాయించిన ఘనత రాజీవ్‌కే దక్కిందన్నారు. ఐటి రంగాన్ని ప్రపంచంలోనే భారత్‌కు సరైన గుర్తింపు తీసుకరావడంలో ఆయన కృషి ఎనలేనిదన్నారు. రాజీవ్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ



దేవేందర్, ఎం.ఎ. ఖయ్యూం, ఊదరి శ్యామ్, నల్ల నర్సింహా, గుండు నర్సింహా, నిమ్మల నాగరాజు, మారగోని శేకర్, ఎర్ర విక్రమ్, విజయ్, పాలమాకుల నర్సింహా, అంతటి రవి, తగరం నాగరాజు, గూడూరు దాన్‌రెడ్డి, యాస నర్సింహారెడ్డి, యాట శంకరయ్య, రాజేష్, వల్లభోతు నారాయణ, సాయికుమార్, రామచంద్రం, శివకుమార్, భార్గవ్, ఎజాజ్, లింగస్వామి, వెంకటేశం, రాంబాబు, రఘుపతి తదితరులున్నారు. అదే విధంగా మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ పాల్వాయి స్రవంతిరెడ్డి నాయకత్వంలో చెరుకు లింగస్వామి ఆధ్వర్యంలో చిన్నకొండూరు రోడ్డులో రాజీవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో ఐఎన్‌టియుసి వర్కింగ్ ప్రసిడెంట్ బోయ రామచంద్రం, ఎస్‌కె. జానీబాబు, ఏసు, మల్కాపురం నర్సింహా, ఒగరంటి రాజేందర్, చామకూర రాజయ్య, వసీం, బొంగు రమేష్, వర్కాల రాజేందర్, షరీఫ్, ఎజాస్‌పాషా, కడెం లింగస్వామి, పార శ్యామ్ తదితరులున్నారు.

## అమరవాదికి ఘన సన్మానం

చిట్యాల, మే 21 (ప్రభాతవార్త)



ఆర్యవైశ్య మహాసభకు ఐదెకరాల భూమి సాధించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణను నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తరపున సన్మానించారు. నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యామా దయాకర్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనంతరాములు, బండారు రాజా, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు సింగిరికొండ శివలు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

చిట్యాల, మే 21 (ప్రభాతవార్త)



చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని దశల వారీగా అభివృద్ధి చేస్తుఈన్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం రూ. 30 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిల సహకారంతో అధిక నిధులను మంజూరు చేయించి, మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపట్టి ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జడల ఆదిమల్లయ్య, వైస్ ఛైర్మన్ కూరెళ్ల లింగస్వామి, స్థానిక కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

చిట్యాల, మే 21 (ప్రభాతవార్త)



మున్సిపాలిటీలోని 7వ వార్డులో బిజెపి ఆధ్వర్యంలో వార్డులోని పలు సమస్యలను గురించి వార్డు ప్రజలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని, కాలనీలో అంగన్‌వాడీ పక్కా భవనం మంజూరు చేయాలని, భాగ్యనగర్ వెంచర్‌లో అన్యాక్రాంతం అయిన 10 శాతం భూమిని గుర్తించాలని, అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం చేయాలని, నిరుపయోగంగా ఉన్న స్త్రీ శక్తి భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు కోళ్ల స్వామి, కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ జిట్టా కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు పాల రవివర్మ, బూత్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, సుంచు శ్రీను, పాల శివకుమార్, మంద వంశీ, రాహుల్, పిల్లి రవి, జిట్టా నాగరాజు, చేగురి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆగడాలను ప్రశ్నిస్తే నేరమా : బిఎస్‌పి మునుగోడు ఇంచార్జీ అందోజు

చౌటుప్పల్, మే 21 (ప్రభాతవార్త)

కతుంగతుర్తి నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఒక మాఫీయా అవతారమెత్తిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ అక్రమాలను ప్రశ్నించిన అడ్వకేట్ యుగంధర్‌ను తన మనుషులను పెట్టి దాడి చేయించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని బిఎస్‌పి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి అన్నారు. ఆదివారం ఆయన చౌటుప్పల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ కేసిఆర్ రాజా ్యంగాన్ని మారుస్తా అని అన్నది ఇందుకేనా, ప్రశ్నించే వారిపై దాడులు చేయడం, అక్రమంగా కేసులు పెట్టడం, బెదింపులకు గురి చేయడం రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. చేసిన తప్పులకు సంజాయిషీ ఇవ్వాల్సింది పోయి ప్రశ్నించే వారిపై కిరాయి గుండాలతో దాడులు చేయించడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో



ఓడిపోతామన్న భయంతోనే ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల బిఎస్‌పి అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్, కత్తుల పరమేష్, బుగ్గ రాములు, దోనూరి కృష్ణారెడ్డి, కత్తుల నర్సింహా, మాద రమేష్ తదితరులున్నారు.

## ఎంపిటిసి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల రూరల్, మే 21 (ప్రభాతవార్త)



చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యులు మర్రి వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం గ్రామంలోని వెంకటేశం నివాసానికి సహచర ఎంపిటిసి సభ్యులు, నాయకులు వెళ్లి ఆయన చిత్రపటానికి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఎంపిటిసి సభ్యులందరూ కలిసి రూ. 50 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. అందజేసిన వారిలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, మర్రి రాంరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ మోసిన్, ఎ ంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, గొలనుకొండ దశరథ, వడ్డేపల్లి లక్ష్మయ్య, నాయకులు ముద్దసాని వెంకటరమణారెడ్డి, ఉప్పరబోయిన స్వామి ముదిరాజ్, ఏళ్ల సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య యాదవ్, సుంకెనపల్లి సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు వ ంతంగి మదనాచారి, యాకారి నరేందర్, ఆవుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు ఎంపి కోమటిరెడ్డి లక్ష రూపాయలు విరాళం అందజేత

చిట్యాల రూరల్, మే 21 (ప్రభాతవార్త)



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో జూన్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరగనున్న శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ - మారమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం, బొడ్రాయి సప్తమ వార్షికోత్ ్సవాలకు హాజరు కావాలని ఉత్స వ కమిటీ సభ్యులు ఆదివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు, టిపిసిసి స్టా ్ర్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అమ్మవార్ల ఉత్స వాల నిర్వహణకు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, ఉత్స వ కమిటీ సభ్యులు, నాయకులు రత్నం నర్సింహా, దుబ్బ కుమారస్వామి, బొడిగె రవీందర్, అన్నెబోయిన వెంకటేశం, బుస్సు వరప్రసాద్, బుస్సు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వేముల

చిట్యాల రూరల్, మే 21 (ప్రభాతవార్త)

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన హాకీ క్రీడాకారుడు గోలి కార్తీక్ - కావ్యశ్రీల వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర ్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ నీలకంఠం నరేష్, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, సీనియర్ నాయకులు బట్టు అయిలేష్, ఏర్పుల పరమేష్, కాటం గణేష్, గుండెపూరి లింగస్వామి, ఆనగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నీతికి, నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం పుచ్చలపల్లి సుందరయ్య జీవితం

భువనగిరి, ప్రభాతవార్త :

నీతికి, నిజాయతీకి, నిడారంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం పుచ్చపల్లి సుందరయ్య జీవతమని సీపీయం మండల కార్యదర్శి దయ్యాల నరసింహా అన్నారు. శనివారం రాత్రి సీపీయం ఆధ్వర్యంలో సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకుని చీమల కొండూరు, పెంచికలపహాడ్, వడపర్తి గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నరసింహా మాట్లాడుతూ .. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలూకా అలగానిపాడు గ్రామంలో భూస్వామయ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్యతన జీవితాంతం తాడిత, పీడిత, పేద ప్రజల విముక్తి కోసం పనిచేసిన మహానేత అని కొనియాడారు. తన తండ్రి ద్వారా వచ్చిన వందలాది ఎకరాల్లో భూమిని భూమిలేని దళిత పేదలకు పంచి ఇచ్చిన ఘనత సుందరయ్యేక దక్కిందన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని సుందరయ్య నిర్మించారని గుర్తు చేశారు. దేశంలో ఉన్న ఆర్థిక అసమానతలు పోవాలంటే పేదలందరికి భూమి దక్కాలని తద్వారా పేదలకు ఆర్థిక స్వాతంత్ర్యం వస్తుందని ఆనాడే సుందరయ్య చెప్పారని అన్నారు. దేశంలో తొలి ప్రతిపక్ష నేతగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి ప్రతిపక్ష నేతగా



పనిచేసిన ఘనత సుందరయ్యకే దక్కిందన్నారు. ఇంకా అనేక కార్యక్రమాలు చేశారని అన్నారు. బహుముఖ కార్యక్రమాలతో సుందరయ్య స్ఫూర్తిని ఈ తరానికి అందించడం మనందరి కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, సిల్వర్ ఎల్లయ్య, మాజీ మండల కమిటీ సభ్యులు వడ్డెబోయిన వెంకటేష్, శాఖ కార్యదర్శిలు బోడ ఆంజనేయులు, సుబ్బూరు పోశయ్య, నల్ల మల్లేష్, రావుల పోశయ్య, మాదాసు బల్లరాజు, నల్ల గణేష్, రావుల కిష్టయ్య, వడ్డెబోయిన సత్తయ్య, రావుల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

**నేటి నుండి ఈనెల 24 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం, ఇండోర్ స్టేడియంలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

సిఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీలు నేడు నల్లగొండలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ పోటీలను నేటి నుండి ఈనెల 24 వరకు నిర్వహించనున్నారు. నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలో మేకల అభినవ్ ఔట్‌డోర్ స్టేడియంలో ఉదయం 10 గంటలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించనున్నారు. జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాటు చేసింది. మే 22 నుంచి మే 24 వరకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నల్లగొండ జిల్లా కేంద్రంలో మేకల అభినవ్ ఔట్‌డోర్ స్టేడియంలో అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ, ఫుట్‌బాల్, వాలీబాల్, ఇండోర్ స్టేడియంలో అర్చరీ, స్విమ్మింగ్, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, రెజ్లింగ్, ఎన్‌జి కళాశాలలో బాస్కెట్ బాల్ పోటీలు మహిళలకు, పురుషులకు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా స్థాయిలో నిర్వహించనున్న 11 క్రీడలలో సుమారు 1400 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. మే 15 నుండి 17 వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అంశాలలో పోటీలు నిర్వహించి క్రీడల్లో బాగా రాణించిన క్రీడాకారులను మండలంలో ఎంపిక చేసి వారు మిగితా ఆరు క్రీడలలో జిల్లా స్థాయి పోటీలలో క్రీడాకారులు పాల్గొంటారు. జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి ఈనెల 24 ముగింపు కార్యక్రమంలో సర్టిఫికేట్, ట్రోఫీలు అందజేయనున్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈ నెల 28 నుండి 31 వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి వ్యక్తిగత, జట్టుగా నగదు, మెడల్స్ అందజేయనున్నారు. వ్యక్తిగత విభాగంలో గోల్డ్ మెడల్, 20వేల నగదు, సిల్వర్ మెడల్ 15వేల నగదు, కాంస్య పతకం 10వేల నగదు, జట్టుకు గోల్డ్ ఒక లక్ష రూపాయలు, సిల్వర్ రూ. 75వేలు, కాంస్య పతకం రూ. 50వేలు నగదు అందజేయనున్నారు. వేసవి దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల విజయవంతంగా నిర్వహణకు వివిధ కమిటీలు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేశారు. జెడ్పిసీఈఓ, ఆర్‌డిఓ, డిపిఓ, జిల్లా యువజన క్రీడల అధికారిలతో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు. స్టేజి ఏర్పాట్లు ప్రారంభ, ముగింపు ఏర్పాట్లు డిఆర్‌డిఓ, ఉద్యాన అధికారిలతో కమిటి, పి.డి గృహనిర్మాణశాఖ, తహశీల్దార్, నల్లగొండ ఫుడ్ కమిటి, త్రాగునీరు, టెంట్, పారిశుద్యం, గ్రౌండ్ లెవెలింగ్, సౌండ్, మైక్ సిస్టం ఏర్పాటుకు నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మున్సిపల్ కమీషనర్‌లతో కమిటీ ఫుడ్ కమిటీ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, ఎంపిడిఓ నల్లగొండలో వసతి, జెడ్‌పి డిప్యూటీ, సీఈఓ, డిఆర్‌డిఓ, ఏపిడి, జిల్లా యువజన క్రీడల అధికారిలతో ఇన్విటేషన్ కమిటీ, డిఈఓ జిల్లా క్రీడల యువజన అధికారిలతో ఈవెంట్ కమిటి, డిపిఓ జిల్లా యువజన, క్రీడల అధికారిలతో సర్టిఫికేట్స్, షీల్డ్స్ కమిటీలు ఏర్పాటు చేశారు. సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా ఇప్పటికే పలు మార్లు సమీక్షలు నిర్వహించారు.

# నేడు మిర్యాలగూడలో మినీ మహానాడు

## టిడిపి జాతీయ క్రమశిక్షణ సభ్యులు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ క్రైం, మే 21 ప్రభాతవార్త



నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మిర్యాలగూడ పార్లమెంట్‌స్థాయి మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు టిడిపి జాతీయ క్రమశిక్షణ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. అదివారం మినీమహానాడు జరిగే శ్రీమన్నా రాయణ ఫంక్షన్‌హాల్లో ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ 100వ పుట్టిన రోజు సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో 100 వేడుకలు జరపాలని పార్టీ నిర్ణయించిందని , అందులో భాగంగా నల్లగొండ పార్లమెంట్‌స్థాయి మినీ మహానాడు మిర్యాలగూడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మినీ మహానాడుకు కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నల్లగొండ, దేవరకొండ నియోజకవర్గాల నుండి సుమారు 1000మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పొలిట్‌బ్యూరో సభ్యులు రావు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బక్కిన నర్సింహులు హాజరవుతున్న సభకు తెలుగు తమ్ములు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వడ్డెబోయిన శ్రీనివాస్, చిలుక వెంకన్నయాదవ్, రాంరెడ్డి, మున్న, వెంకటేశ్వర్లు, సైదులు, గోవింద్, మచ్చ సైదులు, వెంకటేశ్వర్లు, నసీరొద్దీన్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న మంత్రి హరీష్‌రావు పర్యటన

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

మిర్యాలగూడ క్రైం, మే 21 ప్రభాతవార్త



ఈనెల 26న మంత్రి హరీష్‌రావు మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. అదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల చేతులమీదుగా ఏరియా అసుపత్రిలో 200 పడకల గదుల బిల్డింగ్‌కు శంకుస్థాపక చేయడంతో పాటు నియోజకవర్గం వ్యాప్తంగా బస్తీ దవాఖాన, 28 పిహెచ్‌సి సబ్ సెంటర్ల నిర్మాణానికి రానున్నట్లు తెలిపారు. మంత్రుల నియోజకవర్గ పర్యటన విజయవంతం చేయాలని పలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ రూరల్, మే 21 ప్రభాతవార్త



ప్రభుత్వ సబ్సిడీ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మారేపల్లి అశోక్ అన్నారు. అదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సబ్సిడీ పథకాల గురించి అవగాహన కల్పించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధినిచ్చే అనేక ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకొని మరో 10మందికి ఉపాధినిచ్చే పరిశ్రమలను స్థాపించుకోవచ్చుని సూచించారు. సబ్సిడీతో పాటు బ్యాంక్‌లోన్లు, ప్రాజెక్టు రిపోర్టులు, ఉచిత శిక్షణను కల్పిస్తున్నాయని, దళిత గిరిజన బలహీనవర్గాల యువత వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. గొర్రెలు, కోళ్లపెంపకం, డైరీఫార్మ్, కమర్షియల్ వాహనాలు, ఇటుకల తయారీ తదితర పరిశ్రమలు స్థాపించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్, కొత్తపల్లి బాబురావు, డేవిడ్, విజయ్, శ్రీనివాస్, పోలేపల్లి రాము, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బహుమతి ప్రదానోత్సవం

మేళ్ళచెరువు మే 21 ప్రభాతవార్త

స్థానిక మరియామాత దేవాలయంలో ఆదివారం వార్షిక మహోత్సవ ముగింపు కార్యక్రమాలలో భాగంగా బహుమతి ప్రదానోత్సవం, కొవ్వొత్తుల సమర్పణ, ఆరాధనలు, విశేష బలిపూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ముడెం వీరారెడ్డి, ఫాదర్లు తుమ్మ ఇన్నారెడ్డి, చిన్నపరెడ్డి, బాలిరెడ్డి, సాగర్, తరుణ్, కరుణాకర్, జ్ఞానేష్, నరేష్‌తోపాటు ఆలయ పూజారులు, గుడిపెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాధరి కిషోర్ మాదిగలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

రాజాపేట, ప్రభాతవార్త :



తుంగతుర్తిలో ప్రజల విశ్వాసం కోల్పోయి అసహనంతో ఉన్న కిషోర్ ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను అవమాన పరుస్తున్నాడని అన్నారు. అహంకారం, బలుపు, అధికార మదం తగ్గించుకుని మాట్లాడకపోతే తీవ్ర మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. గాధరి కిషోర్ అవినీతికి, అక్రమాలకు, ఇసుక దందాకు రాష్ట్రంలో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారని, తుంగతుర్తిలో అత్యధిక ఓట్లు కలిగిన మాదిగలను అవమానించిన ఎమ్మెల్యేకు వచ్చే ఎన్నికల్లో మాదిగలో రాజకీయ ఘోరీ కడతారని అన్నారు. దళిత బంధు పథకాన్ని అమలు చేయడంలో కేసిఆర్ ప్రభుత్వం విఫలం అయ్యిందని, దళిత బంధు ద్వారా దళితులకు ఇస్తున్న డబ్బులు కేసిఆర్ ఫాం హౌస్ నుండో గాధరి కోషోర్ ఇసుక దందాలో తీసుకున్న కమీషన్ నుండి ఇస్తున్నవికావనే సత్యం తెలుసుకువాలని అన్నారు. తరతరాలుగా దోపిడికి గురైన ప్రజలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటినే ప్రభుత్వం ఇస్తుందే తప్ప ఎమ్మెల్యే ఇంట్లో నుండి ఇస్తున్నవి కావని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తక్షణమే స్పందించి గాధరి కిషోన్‌ను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గాధరి కిషోర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## గిరిజన సరస్వతి పుత్రులకు సన్మానం

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేట మండలం గరిఇజన తండా పుట్టగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఎం.శిరీష, శరన్‌లు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆదివారం గ్రామంలో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇద్దరు విద్యార్థులకు చేనేత శాలువాతో సత్కరించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడోత్ దేవీ, రాములునాయక్, మాడోత్ దేవ్‌ల, మాడోత్ లక్ష్మణ్, బీ.మత్యనాయక్, తదితరులు నాయకులు ఉన్నారు.

## రాజాపేటలో గాంధీ వర్ధంతి కార్యక్రమం

రాజాపేట, ప్రభాతవార్త :



రాజేపటే మండలం కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆదివారం భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్‌గౌడ్ పూలమాల వేసి ఘననివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఐటీ టెకానలజీ భారతదేశానికి ప్రవేశపెట్టిన ఘనత ఉందన్నారు. ఓటు హక్కు కూడా 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాలకు వయస్సుకు రాజీవ్‌గాంధీ తగ్గించారని ఆయన ఆశయాలకు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్ళి రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షరాలు చెడుదీపు అంబాబాయి, సీనియర్ నాయకులు అంకతి రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు కాసుల భాను, పెంట గోపాల్, నర్సింలు, కనకయ్య, వేముల దేవేంద్రమ్మ, రాజయ్య, బైకని నరసింహా, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేట గ్రామానికి చెందిన లవణం సుమన్ ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబానికి జైశ్రీరాం ఫౌండేషన్ తరుపున రూ.5వేలు ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉట్కూరి అశోక్, దాచేపల్లి రాజు, జెన్న సిద్దులు, ఎక్కలదేవీ శ్రీహరి, కోయ ఉపేందర్, సంగం వేణుగోపాల్, కోయ మధు, కుడిక్యాల నరేందర్, కోయ భిక్షపతి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 285వ రోజుకు చేరుకున్న దీక్షలు

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేట మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు దిశగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ ఆదివారం 285వ రోజు చుట్టూ ఉన్న గ్రామ ప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు, చల్లురిచిన్నపోశయ్య, కనుగంటి శ్రీనివాస్‌రెడ్డి, కలకుట్ల కొమురయ్య, సీసాశ్రీపతి, కటకం నగేష్, కటకం శివ, బల్ల నరహరి, కటకం ప్రశాంత్, శ్యామలభాస్కర్, గణపురం నర్సింహులు, కుందనపల్లి మైసయ్య, మరబోయిన రమేష్, లెల్లెపటి పాపిరెడ్డి, యం.డీ.హుస్సేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తటిప్రభాకర్, పాము సత్తయ్య ఆడెపు శ్రీశైలం పాల్గొన్నారు.

## ఉన్నత చదువులపై ల్యాబ్ ట్యాబ్‌కు ఆర్థిక చేయూత



వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎం.డీ.సలీం కూతురు ఆమ్రీన్ ఉన్నత చదువుల నిమిత్తం మండలంలోని టేకులసోమారం గ్రామ మాజీ సర్పంచ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పడమటి మమత, నరేందర్‌రెడ్డి రూ.35వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించి దాతృత్వాన్ని చాటారు.

## రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి

వలిగొండ, ప్రభాతవార్త :



భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. రాజీవ్‌గాంధీ తనయుడు రాహూల్‌గాంధీని ప్రధాన మంత్రి చేయడానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్ణయ్య, స్థానిక సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు మందారపు యశోద కొమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మరాజు, బత్తిని సహాదేవ్, లింగయ్య, పలుసు సంతీష్, ఎమ్మె మల్లేశం, రాపోలు శ్రీనివాస్, పల్లెర్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాచన్‌పల్లి గ్రామంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట

బొమ్మలరామారం, ప్రభాతవార్త :



మండలంలోని మాచాన్‌పల్లి గ్రామంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం నాడు సర్పంచ్ వట్టిపల్లి లక్ష్మీసుదర్శన్ ఆద్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ప్రతి కుటుంబం నుండి బొడ్రాయికి నీళ్ళు ఆడపడుచులు, కుటుంబసభ్యులు పోశారు. బొడ్రాయి ప్రతిష్టలో భాగంగా దాసరి సూర్యప్రకాష్‌రెడ్డి దంపతుల ఆద్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ .. గ్రామ అభివృద్ధి కోసం పాడిపంటలు బాగా పండడానికి ప్రతి కుటుంబం బాగు కోసం గతంలో కొన్ని సంవత్సరాల క్రితం ఈ బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం చేశారని, అందుకే ఈ కార్యక్రమం ఈ సంవత్సరం చేశామని అన్నారు. ప్రతి కుటుంబం నుండి బోనం సమర్పించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారాయివార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ కోమటిరెడ్డిని సన్మానించిన సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఇటీవల ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన బొడ్రాయి నాభిశిల ప్రతిష్టాపన మహోత్సవానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆదివారం స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి మెమోంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలంగౌడ్, జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, బొంత అంజయ్య, గుండేగాని కిరణ్, గడ్డం హరీష్, దిగోజు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

భువనగిరి, ప్రభాతవార్త :



ఈ దేశంలో బీసీలకు న్యాయం జరిగేది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని ఓబీసీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ రాహూల్‌గౌడ్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాలుగు రాష్ట్రాలలో మూడు రాష్ట్రాలకు బీసీలను ముఖ్యమంత్రులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహూల్‌గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించగా పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ ఇటీవల యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించారని ఇక ముందు బీసీ డిక్లరేషన్ కూడా ప్రకటిస్తారని రాహూల్‌గౌడ్ అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓటమి పాటు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి బీసీ కార్యకర్త నాయకుడు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బీసీల జనగణన చేసి బీసీల జనాభాపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

-రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ పోటీలలో పాల్గొని బహుమతులను గెలవండి

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేపట్టిన రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని బహుమతులను పొందాలని ఓబీసీ చైర్మన్ రాహూల్‌గౌడ్ కోరారు. కాంపిటీషన్‌లో పాల్గొనేవారు 7661 899 899 ఈ నెంబర్‌కు ఎస్ఎంఎస్ చేసి పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొదటి ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రతి నియోజకవర్గాల్లో ఎలక్ట్రిక్ స్కూటర్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కాంపిటీషన్‌లో పాల్గొని విజేతలు కావాలని ఆకాంక్షించారు.

**-భువనగిరి జిల్లాలో బీసీలకు అవకాశం కల్పించాలి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ పార్లమెంట్ టికెట్లును బీసీలకు ఇవ్వాలని ఓబీసీ రాష్ట్ర కో.ఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ కోరారు. ఈ జిల్లాలో బీసీల జనాభా ఎక్కువగా ఉండడంతో పాటు ప్రజలు కూడా పార్టీ వైపు ఉన్న నేపథ్యంలో బీసీ నాయకత్వం బలంగా ఉన్న కారణంగా బీసీలకు టిక్కెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ళుగా పార్టీ జెండాను మోస్తూ పోలీసు కేసును ఎదుర్కొంటూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న నిక్కార్సైన కాంగ్రెస్ నాయకత్వం ఉన్న కారణంగా అధిష్టానం టిక్కెట్ల పంపిణీలో బీసీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని శ్రీకాంత్ కోరారు. విలేకర్ల సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతన ప్రమోద్‌కుమార్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతిమల్లేష్, మైనార్టీ లీడర్ బబ్లు, పోచంపల్లి మండల చైర్మన్ రమేష్, శేఖర్‌యాదవ్, జిల్లా జాయింట్ కో.ఆర్డినేటర్ ప్రభాకర్, బీబీ నగర్ ప్రధాన కార్యదర్శి మల్లేష్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గిరీష్‌గౌడ్, శివరంగ హరీష్, సందీప్, రమేష్, సాయి, హర్షిత, చింటూ, మల్లేష్, ఇమ్రాన్, నరేష్‌గౌడ్, ప్రశాంత్‌గౌడ్, సాయి, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దానవత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బారతదేశపు యువ ప్రధానిగా అత్యంత చిన్న వయస్సులోనే సేవలందించిన భారతరత్న రాజీవ్‌గాంధీ అని, యువత పట్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత దేశానికి పరిచయం చేసిన ఆధునికత వేత్త, యువతకు ఆదర్శ, మార్గదర్శకాలు చూపించిన గొప్ప భారత ప్రధానిగా కీర్తించబడ్డ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కొరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు కంకణ బుధ్ధడై పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోనాపూర్ ఉపసర్పంచ్ చాడ భాస్కర్‌రెడ్డి, మండల బీసీ సెల్ చైర్మన్ రామగోని వెంకటేష్‌గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దీరవత్ పట్టునాయక్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్‌నాయక్, ఎస్టీ సెల్



ఉప అధ్యక్షులు రమేష్‌నాయక్, మండల నాయకులు ధనవత్ సురేందర్‌నాయక్, భూపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల సతీష్‌కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపు రమేష్, కార్యకర్తలు సాగర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయపల్లిలో ఘనంగా బొడ్రాయికి అభిషేకం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఆదివారం నాభిశిల పునఃప్రతిష్ట, దుర్గమ్మ పండుగ సందర్భంగా గ్రామ ఆస్థాన పురోహితుడు సర్పంచ్ వెన్నుకూచి రామ్మోహన్‌శర్మ ఆధ్వర్యంలో రుత్వికులు బ్రహ్మశ్రీ నరసింహాశర్మ ఎ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు ఈ సందర్భంగా ఉదయంప్రాంతఃకాల పూజ, మూలమంత్ర విశేష హోమాదులు, క్షీరాభివాసి ఉద్ధాపన, మహాస్నావనం, ధాన్యాదివాసం, సాయంత్రం 5 గంటలకు ప్రదోష పూజ, చండీహోమం, శయ్య, ఫలపుష్ప, హిరణ్య, ఆదివాసములు, నీరాజనం, మంత్రపుష్పం, అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ సిద్దారెడ్డి, వార్డుసభ్యులు ప్రేమలత, చంద్రరెడ్డి, పోషమ్మ, మల్లేష్, కేతమ్మ, నర్సమ్మ, బొందయ్య, కృష్ణ, చంద్రయ్య, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, రాజయ్య, రామ్‌రెడ్డి, బాలయ్య, చంద్రయ్య, విష్ణు, శ్రీనివాస్, కృష్ణ, గణేష్, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో 2010 -2011 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు బ్యాచ్ ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చదువుకున్న సమయంలోని గత స్మృతులను నెమర వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అండెం వెంకటరెడ్డి, విజయలక్ష్మి, సుజాత, మణిమాల, సంధ్య, రవీందర్, షాపి నుద్దిన్, విద్యార్థులు మచ్చబాబు, పలుగుల మధు, కొత్తింటి మహేష్, లక్కాకుల విజయ్, శ్రీకాంత్, తోటి శ్రీకాంత్, రత్నాల చంద్రశేఖర్, నాగపురి చంద్రశేఖర్, గోనే సాయికుమార్, రెబ్బ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల రజతోత్సవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సీ 1997 -1998వ సంవత్సరానికి బ్యాచ్ టెన్త్ పాస్ అవుట్ అయ్యి 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల తరువాత కలుసుకోవడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు, ఆనాటి స్టూడెంట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజిరెడ్డి, మల్లేశం, గోదాదేవీ, విజయలక్ష్మి, వసుంధరతో పాటు ఆనాటి విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సేవలో ప్రముఖులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న లక్ష్మినరసింహాస్వామి వారిని ఆదివారం ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో తెలంగాణ ఐడీసీ చైర్మన్ అమరవాది లక్ష్మీనారాయణ, సెంట్రల్ ట్రైబల్ అఫైర్స్ మినిస్ట్రీ జాయింట్ సెక్రటరి డా. నవల్‌జిత్‌కపూర్ ఐఆర్ఎస్‌లు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## బియ్యం అందజేసిన ప్రజా సేవా సమితి సభ్యులు

రాజాపేట, ప్రభాతవార్త :



ప్రజాసేవ సమితి సభ్యులు మద్ది జనార్ధన్ భార్య మరణించగా ఆదివారం రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ప్రజా సేవ సమితి సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి వారికి సానుభూతి తెలిపి సమితి నుండి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ .. మద్ది జనార్ధన్ కుటుంబానికి అన్ని రకాలుగా భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ యుగేందర్‌పై దాడి సిగ్గుచేట

## -ఇటికాల చిరంజీవి

*అడ్డగూడూరు ప్రభాతవార్త :*

శనివారం తిరుమలగిరిలో అఖిలపక్ష సమావేశంలో పాల్గొని తిరిగి స్వగ్రామానికి సదర్శపూర్ వెళ్తున్న అడ్వకేట్ యుగేందర్‌పై తెరాస పార్టీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారని ఆదివారం అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రశ్నించే వారిపై దాడులు చేయడం సిగ్గుచేటని, జరిగే ఇసుక దందాపై అధికార పార్టీ నాయకులు చేసే అక్రమాలపై ప్రశ్నించే వారిని గతంలో కూడా దాడి చేయించారని,ఇటువంటి చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చిరంజీవి హెచ్చరించారు. యుగంధర్‌పై దాడి చేసిన వారిపై, దీని వెనుక అదికార పార్టీకి సంబంధించిన వారు ఎంతటి వారైనా వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వల్లంబట్ల రవీందర్, గుడెపు పాండు, కడారి రమేష్, కంబాల వీరయ్య, చిప్పలపల్లి పరుశురాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చెడే మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల శరత్, బైరెడ్డి సందీప్‌రెడ్డి, మర్రిశెట్టి మల్లేష్, బండి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కేవీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*మోత్కూరు ప్రభాతవార్త:*

తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం మోత్కూరు మండల కేంద్రంలో గల మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ బిఆర్ఎస్‌కేవీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, బీఆర్ఎస్ మోత్కూరు పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి విచ్చేసారు. ఈ సందర్భంగా తీపిరెడ్డి మేఘా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ, భీమా పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క కార్మికునికి అందేలా చేస్తూ ఆయా సందర్భంలనుసారంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఎల్లవేళలా సహాయ సహకారాలను అందిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అని అన్నారు. గ్రామపంచాయతీగా ఉన్న మోత్కూర్‌ను మున్సిపాలిటీగా రూపాంతరం చెందటానికి ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కృషి ఫలితమే కారణం అన్నారు. ప్రతి



ఒక్కరు ఐక్యతగా ఉండి హక్కులను సాధించుకోవాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామి, బండెల శ్రీను, పవన్ పాల్గొన్నారు. నూతన అధ్యక్షులుగా కొమ్ములక్ష్మి, గౌరవ అధ్యక్షులుగా మెంట ఎల్లయ్య, ఉపాధ్యక్షులు డి.లింగమ్మ, ప్రధానకార్యదర్శిగా పందుల యాదగిరి, కార్యదర్శిగా అందాలు రాములు తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# సీఎం కేసిఆర్, ఎమ్మెల్యే కిషోర్ చిత్రపాలకు పాలాభిషేకం

*మోత్కూరు ప్రభాతవార్త:*

మోత్కూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌కేవీ మున్సిపాల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కి పాలాభిషేకంలో బిఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ బాధ్యులు గౌడిచెర్ల సత్యనారాయణ గౌడ్ పాల్నొన్నారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు కొమ్ములక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ మేడే కానుకగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు జీతం రూ.1000 పెంచటం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మా శ్రమను గుర్తించిన సీఎం కేసీఆర్ మూడు సార్లు మా జీతం పెంచారని అన్నారు. ఇప్పుడు మా యొక్క జీతం రూ.15,600, వచ్చే నెల నుండి రూ.16,600 ఇస్తున్న సీఎం కేసీఆర్‌కి, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్‌కి, మా మంచి కోరి ఎల్లప్పుడు మా వెన్నంటే ఉండే ఎమ్మెల్యే కిశోర్‌కి మున్సిపాల్ కార్మికుల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గాదరి



కిశోర్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు మెంట ఎల్లయ్య, కొమ్ము సోమయ్య, డప్పు లింగమ్మ, పందుల యాదగిరి, అందాలు రాములు, బిక్షం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల, కురుమలకు నగదు బదిలీ ద్వారానే గొర్రెల పంపిణీ చేపట్టాలి

*గుండాల ప్రభాతవార్త:*

రెండవ విడత గొర్రెల పంపిణీలో గొల్ల, కురుములకు గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు జిల్లా నలుమూలల నుండి లబ్ధిదారులు రావాలని పిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదరిన్శ మద్దెపురం రాజు కోరారు. ఆదివారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, దళిత బంధు మాదిరిగానే గొర్రెల సబ్సిడి మొత్తాన్ని గొల్ల కురుమల బ్యాంకు ఖాతాలో నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా జిఎంపిఎస్ పోరాటాల ఫలితంగానే రెండో విడత గొర్రెల పంపిణీ చేయుటకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, అయితే గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్లకు వినతులు ఇచ్చినా, సంఘ డిమాండ్లను ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నందున రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే



ధర్నాకు జిల్లా నలుమూలల నుండి సంఘం నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తరలిరావాలని ఆయన కోరారు

# మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త ::*



భావితరాలకు ఆదర్శ ప్రధాని ఇంటర్నెట్ సేవలను అందించి యూత్ ఐకాన్‌గా నిలిచి ఉగ్రవాదుల దాడులలో అమరులైన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టకోల హనుమంతుగౌడ్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, కోరే మల్లేశం, కానుకుంట్ల యాదగిరి, రాచమల్ల బలరాం, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలగందుల మహేష్, సురేష్, గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*అడ్డగూడూరు ప్రభాతవార్త :*



మండలంలోని చౌళ్ళరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005 -2006వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ .. ఈ పాఠశాలలో చదివి 17 ఏళ్ళు అవుతున్న గత స్మృతులను గుర్తించుకుని పాఠశాలలో సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో, ఆయా రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరవేసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో కలియతిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ కుటుంబ నేపథ్యాలను, కష్టసుఖాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శ్రావణ్‌కుమార్, రమేష్, మల్లయ్య, రఫీ, రాంరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట

*తిరుమలగిరి సాగర్, మే 21, ప్రభాతవార్త:*



గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం తిరుములగిరి సాగర్ మండలం యల్లాపురంతండా గ్రామ పంచాయతీ పరిధిలోని చెక్కొలతండాలో సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధుల ద్వారా రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు అయన శంకుస్థాపన చేశారు. అనంతరం నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ అధిక నిధులు విడుదల చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో చేపట్టిన పల్లె ప్రకృతివనం, డంపింగ్ యార్డు, వైకుంఠ దామాల వలన గ్రామాల రూపురేఖలు మారిపోయాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సూర్యభాషానాయక్, ఎంపీపీ అంగోత్ భగవాన్‌నాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జయరాంనాయక్, భిక్షానాయక్, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణానాయక్, మాజీ మండల అధ్యక్షులు బీవీ రమణరాజు, వినయ్‌రెడ్డి, మండల కో అప్షన్ షేక్ రహీం, పంచకట్టు కృష్ణారెడ్డి, రవినాయక్, దేవునాయక్, బుర్రి రాంరెడ్డి, తేరా రాఘవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వడ్త్య దేవేందర్ జన్మదిన వేడుకలు

చింతపల్లి,21మే,(ప్రభాతవార్త):

దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్, విడిఆర్ వ్యవస్థాపకులు వడ్త్య దేవేందర్ నాయక్ జన్మదిన వేడుకలు దేవేందరన్న యువసేన ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బాణా సంచాకాల్చిసంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండలంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో బియ్యం, పండ్లు, బ్రెడ్, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవేందరన్న యువసేన నాయకులు చింతకుంట్ల రాకేష్ , పలువురు యువకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజా సేవకై తరించే దేవేందర్‌నాయక్ రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ నియోజకవర్గంలో ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అజార్, ఫయాజ్, షబ్బీర్, ఎమ్మార్పిఎస్ నాయకులు ఎర్ర జగన్, వెంకటయ్య, ఆవుల రమేష్, ఆవుల ప్రభాకర్, మునగాల అశోక్ చారి, కోనరెడ్డి సోమలింగం, అనిల్, నరేష్, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

చండూరు,21మే,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపల్ కేంద్రంలోగల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం 32వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షుడు వడ్డేపల్లి బాస్కర్, కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ చివరి ఊపిరి ఉన్నంతవరకూ దేశ సేవ చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నక్కపోతు ముత్తయ్య ,ఇరిగి శంకర్ మహ్మద్ ఫకీర్, బురకల భిక్షం, దోమలపల్లి జంగయ్య, కల్లెడ మారయ్య, సాగర్‌రెడ్డి, గండు వెంకట్‌గౌడ్, సయ్యద్ జావిద్, వంగూరి యాదయ్య, అనంత నరసింహ, పంగ రామకృష్ణ, ఎరుకల శ్రీనివాస్, చొప్పరి లింగయ్య, బొమ్మకంటి శేఖర్, ఆవుల అశోక్, మహ్మద్ జున్ను, సోము లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఐటి రంగంలో అగ్రగామిగా నిలిపిన మహనీయుడు రాజీవ్‌గాంధీ

నేరేడుచర్లటౌన్ మే 21 (ప్రభాతవార్త



భారతదేశాన్ని ఐటిరంగంలో అగ్రగామిగా నిలిపిన ఘనత దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీదేనని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో భారతరత్న, మాజీప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడుతూ యువతకు రాజీవ్‌గాంధీ ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో యువత దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు చప్పిడి నాగిరెడ్డి, కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాశ్, సహకార సంఘం డైరెక్టర్ తాళ్ల సురేష్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కాంపెల్లి వెంకటరెడ్డి, రాచకొండ అజయ్, ఖాదర్, జమిలి వెంకటేశ్వర్లు, మచ్చ శ్రీను, నూకల రవీందర్‌రెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, రామకృష్ణ, సోమయ్య, శ్రీరాములు, వీరబాబు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

త్రిపురారం,21మే,(ప్రభాతవార్త):



భారతదేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని, ఆయన స్ఫూర్తితో నేటి యువత పని చేయాలని ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్‌పిటిసి ధనావత్‌భారతిలు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనవత్ బాస్కర్ నాయక్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రధాన మంత్రి పదవి చేపట్టిన రాజీవ్‌గాంధీ73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల బలోపేతం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామ స్వరాజ్యంవైపు దారి చూపిన దార్శనికుడన్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆలంపల్లి జానయ్య పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి సైదులు, సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య, ఎంపిటిసి గట్టు యాదగిరి, అనుముల వెంకట్‌రెడ్డి, పిబి.శ్రీనివాస్, చిలుముల శ్రీను, వెంట్‌రామ్ నాయక్, సైదానాయక్, ఉషా నాయక్, కిషన్ నాయక్ ,రామకృష్ణ, వెంకటరమణారెడ్డి, పోలగాని సైదులు గౌడ్, రాజారామ్ సింగ్, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం,21మే,(ప్రభాతవార్త):

మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందగోరే అభ్యర్థులు ఈ నెల 25న దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల తెలిపారు. ఆదివారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గత విద్యాసంవత్సరంలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇంటర్ ప్రథమసంవత్సరంలో ఎంపిసి 40,బైపిసి40, సీఈసి 40, ఎంఈసి40సీట్లు ఉన్నాయని, అభ్యర్థులు అవసరమైన ధృవపత్రాలతో మోడల్‌స్కూల్ సొసైటీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ మే 21 (ప్రభాతవార్త

ఈనెల 22న హైద్రాబాద్‌లో జరిగే ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికిసూర్యపేట జిల్లా ముదిరాజులందరు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యామిని వీరయ్య ఆదివారం కోరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్ సహకారంతో చైర్మన్‌గా నియమితులైన పిట్టల రవీందర్ ఈనెల 22న సోమవారం 10గంటలకు హైద్రాబాద్‌లోని మసాబ్‌ట్యాంక్ మత్స్యభవన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నందున ప్రతిఒక్కరు హాజరు కావాలని కోరారు.

## రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించిన దైద రవీందర్

నకిరేకల్, మే 21, (ప్రభాతవార్త):

నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరోలు ఉపేందర్‌రెడ్డి, యం.డి. యూసుఫ్ యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగోని రాజశేఖర్ గౌడ్, వంటపాక సతీష్ నర్సింగ్, మహేష్‌గౌడ్, పందిరి సతీష్, వంటపాక నక్షత్, చెరుకుపల్లి సైదులు, నల్లగొండ మహేష్, శ్రవణం సురేష్, నవీన్, మధు, పశుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేత బచ్చుపల్లి గంగాధర్‌రావు

నకిరేకల్, మే 21, (ప్రభాతవార్త):

నల్లగొండలోని పోలీస్ ఆడిటోరియంలో నిర్వహించిన తన ఆత్మీయులు బోయినపల్లి మోహన్‌రావు సావిత్రి గార్ల కూతురు మౌనిక వివాహ వేడుకల్లో నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత బచ్చుపల్లి గంగాధర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంగలపల్లి ఉపసర్పంచ్ చింతల శ్రీను, ఎస్ంయంసి చైర్మన్, గునగంటి సురేష్, ఎస్సీ సెల్ మండల నాయకులు బొల్లెద్దు లక్ష్మయ్య, దొంగల మల్లయ్య, తుమ్మల నగేష్, పుట్ట సైదులు, పూల సుదాకర్, షేక్ మున్సీర్, మరియు బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

కేతేపల్లి, మే 21, (ప్రభాతవార్త ప్రతినిధి :

రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. బారతదేశంలో ఐటి రంగానికి మార్గదర్శికగా తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కొరకు అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన అజరామరుడు తన చివరి రక్తపు బొట్టు వరకు దేశానికి అంకితం చేసిన త్యాగశీలి రాజీవ్ గాంధీ ఘన నివాళి అర్పించారు. ఇందులో పాల్గొన్న వారు ఎండి యూసుఫ్, జానీ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ మైనార్టీ విభాగం అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పుల్లయ్య జిలకఆల కార్యదర్శి బయ్య ముత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, బిసి మండల నాయకులు కేతేపల్లి గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

చండూరు,21మే,(ప్రభాతవార్త):



చండూరు పట్టణంలోని గాంధీజీ పాఠశాల 1994-95 కు చెందిన విద్యార్థులు ఆదివారం గీతా విద్యాలయం ఆవరణలో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి లింగారెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించారు. అదేవిదంగా కావలి ఆంజనేయులు, వెంకట్‌రెడ్డిలను సన్మానించారు. అనంతరం విద్యార్థులందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనందాలు పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతా విద్యాలయ కరస్పాండెంట్ పోలోజు నరసింహాచారి, పూర్వ విద్యార్థులు జిరిగల వెంకన్న, గంట సత్యనారాయణ, కారింగ్ రాజు, సంకబుడ్డి భిక్షం, బొమ్మకంటి నరసింహ, వెంకట్‌రెడ్డి, తేలుకుంట సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం

చింతపల్లి,21మే,(ప్రభాతవార్త):

చింతపల్లి శ్రీ సాయి సన్నిధి వెలిసి 16 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాయి సన్నిధిలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలలో భాగంగా ఆదివారం దంపతులచే సామూహిక గోపూజ మహోత్సవం నిర్వహించి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి సాయి దివ్య

కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సహిత సుబ్రహ్మణేశ్వర మూలమంత్రవహనం, నీరాజనం, మంత్రపుష్పం, సాయమౌపాసన, ఆవరణ సహిత సాయినాధ, దత్తాత్రేయ సరస్వతి దేవత, మూలమంత్ర హవనములు, అష్టోత్తర, శతకలశావాహన, నిత్య బలిహరణ, రాజోపచారాలు, మహామంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలు



నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సాంబమూర్తి భగవతార్ హైద్రాబాద్ వారిచే సాయిలీలలు హరికథా గానం కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కొండమల్లేపల్లి, మే 21 ప్రభాతవార్త

మండల అభివృద్ధి ప్రధాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషుల సందడితో కేక్‌కట్ చేశారు. ఈసందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితంలో మంచి మార్గం ఎంచుకొని సమాజ సేవకొరకు పాటుపడాలని అన్నారు. యువత వ్యసనాలను బానిస అవ్వకుండా విద్యతోపాటు అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖ, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపిటిసిలు జగన్‌నాయక్, జాగటి



సుమలతభాస్కర్, రాణిరాజునాయక్, సర్పంచ్‌లు లచ్చిరాంనాయక్, రాకేశ్ నాయక్, ఉపసర్పంచులు మంగ్యా, మోతీలాల్, నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, ముత్యాలు, ఎండి ఖదీర్, సేవానాయక్, కార్తీక్, నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

హాలియా, ప్రభాతవార్త. మే 21:

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించి తమ న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పారేపల్లి నాగరాజు, వైద్యుల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. అదివారం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మెల్యే నోముల భగత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రేషన్ డీలర్లకు వేతనం ఇవ్వాలని, రాష్ట్రంలోని సుమారు 168 గోదాం పాయింట్లలో వేబ్రిడ్జిలు ఏరపాటు చేయాలన్నారు. త్రి రేషన్ డీలర్‌కు పది లక్షల ఇన్సురెన్స్ కల్పించాలని, కారుణ్య నియామకాల గరిష్ఠ వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, డీలర్ మరణించినప్పుడు దహన సంస్కరణలకు 50వేల రూపాయలను ప్రభుత్వమే చెల్లించాలని, ఇతర నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారా పంపిణీ



చేయాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు పగిళ్ల వెంకటేశ్వర్లు, అయా మండలాల అధ్యక్షులు కోట్ల అశోక్, యూసుఫ్, మోహన్, దత్తు, వెంకటేశం, దామోదర్, రామలింగయ్య, ధనలక్ష్మి, శ్రీనివాస్, మదన్, మోహన్, తదితర డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

హాలియా, ప్రభాతవార్త. మే 21:

స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన అదివారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదాలు వేసి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి నిరుపేదలకు అండగా నిలిచినది రాజీవ్‌గాంధీ అని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి పాదిల కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, గడ్డం రమణయ్య, నామిని సుధాకర్, హనుమంతరావు, వర్కాల మల్లారెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి,



బొంగరాల ఏసురాజు, గోపిశెట్టి వెంకన్న, దండెం రాంరెడ్డి, నకిరేకంటి సైదులు, మురళి, సింగారపు నగేష్, యడవల్లి రంజిత్, వసంత్‌కుమార్, దేవేందర్, సురభి నరేందర్, కడమంచి శ్రీనివాస్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్‌పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

హాలియా, ప్రభాతవార్త. మే 21:

బహుజన సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ముదిగొండ వెంకటేశ్వర్లును డాక్టర్ అర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ అదేశానుసారం నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసం దర్భంగా ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీఎస్‌పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు



ప్రవీణ్‌కు, జిల్లా అధ్యక్షులుకు, నియోజకవర్గ కమిటీకి కృతజ్ఞతు తెలిపి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## శ్రీరామకళ్యాణ కానుక కిట్లు పంపిణీ

వేములపల్లి, మే 21 ప్రభాతవార్త



వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆడపడుచుల వివాహాల సందర్భంగా అందిస్తున్న శ్రీరామ కళ్యాణ కానుక కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామానిచెందిన మధ్యబోయిన వెంకన్న-ఈదమ్మ దంపతుల కుమార్తెకు, ముక్క అమ్మయయ-లింగమ్మ దంపతుల కుమార్తెలకు శ్రీరామకళ్యాణ కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ రావులపెంటలో జరిగే ప్రతి ఆడపడుచు వివాహానికి రూ.10వేల విలువగల బియ్యం కిరాణ సామాగ్రిని శ్రీరామకళ్యాణ కానుకతో అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయసమితి అధ్యక్షులు కందుల చినపాగిరెడ్డి, ఉపసర్పంచ్ తరి సైదులు, బిఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చంద్రయ్య, గ్రామ పంచాయితీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లతోపాటు బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి: మాలికాంతారెడ్డి

వేములపల్లి, మే 21 ప్రభాతవార్త



భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసి, భారతదేశాన్ని అభివృద్ధిబాటలో నడిపించిన స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్వర్గీయ భారత ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల వెంకన్న, కొమ్ము కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుట్టల గురవయ్య, పెద్దపంగ రాము, పాల్వాయి నాగేష్,యూత్ పెద్దమాం చంటి ఇంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

దేవరకొండ,21మే,ప్రభాతవార్త:



మాజి ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలో రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలు చేసి ప్రజలకు లబ్ధిజరిగేలా చేశారని ,ఆయనను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. భారత దేశానికి ఆయన అందించిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొర్ర రాంసింగ్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమేర్ ఖాసీం, కొర్ర నాగరాజు, మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి, సుజిత్ యాదవ్, ఏకుల సురేష్, ఎరుకల అశోక్ గౌడ్, మేడ సైదులు, చైతన్య నాయక్, సాయి రాథోడ్, జలందర్‌గౌడ్, సుభాష్, శివ ప్రసాద్,పులిజాల వెంకటయ్య, సన్నీ, మధునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది

దేవరకొండ,21మే,ప్రభాతవార్త:



మండలంలోని కొమ్మేపల్లి గ్రామా నికి చెందిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నేషనల్ యూత్ ఐకాన్ అవార్డు -2023 అందుకున్నారు. సహారా చారిటబుల్ ట్రస్ట్‌వారు శ్రీనివాస్ గౌడ్ చేసిన సేవలను గుర్తించి అధ్యక్షులు డాక్టర్ అష్రాక్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.తన సేవలకు ఈ అవార్డును ప్రధానం చేయడం మరింత బాధ్యతను పెంచిందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. అవార్డు అందించిన చారిటబుల్ ట్రస్ట్‌వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ

కొండమల్లేపల్లి, మే 21 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసి రవీంద్రకుమార్, బంకెట్ హాల్‌లు ఎంపిపి దూదిపాల రేఖలు ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన వంటకాలను సరసమైన ధరలకు అందించాలని యజమాని బాలరాజుకు సూచించారు. మండల కేంద్రంలో అన్ని రకాల వసతులతో కూడినటువంటి రెస్టారెంట్‌లను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. యువత స్వయంశక్తితో ఎదిగి జీవితంలో స్థిరపడాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైబన అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, ఉపసర్పంచ్ గంధం సురేష్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రు, పట్టణ అధ్యక్షులు ఎలిమినేటి సాయి, నాయకులు రావుల సత్యనారాయణ, వస్కుల కాశయ్య, బొడ్డుపల్లి కృష్ణ, రెస్టారెంట్ నిర్వాహకులు బాలరాజు, కొత్త అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి

వేములపల్లి, మే 21 ప్రభాతవార్త



భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని ఆదివారం ఎంపిపి పుట్టల సునీతకృపయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపిపి పుట్టల సునీత-కృపయ్య మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని ఆయన ఆశయాలను సాధించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తల కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పిసిసి సభ్యుడు చిరుమర్రి కృపయ్య, ఎంపిటిసి పల్లా వీరయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, మాజీ సర్పంచులు నాగవల్లి మధు, రేగట్టె రవీందర్ రెడ్డి, ఎస్‌సి సెల్ జిల్లా వైస్ ఛైర్మన్ పుట్టల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు పల్లా వెంకటయ్య, మండల మహిళా అధ్యక్షురాలు పల్లా సోమమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బూసిరెడ్డి వెంకటరెడ్డి, బొడ్డు వీరయ్య, పుట్టల పెద్దవెంకన్న, గౌరు రమేష్, పల్లా అశోక్, బొంత పుల్లయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహ కూడలిలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళబాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీ కుటుంబ సభ్యులు దేశం కోసం చేసిన సేవలు ఎనలేనివని, అఖండ భారతావనికి వారి కుటుంబ చేసిన త్యాగాలు మరువలేనివని, దేశ అభివృద్ధికి వారు చేసిన సంస్కరణలు, కృషి ఎంతో గొప్పదని అన్నారు. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి చర్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, కొప్పు రమేష , సనియర్ నాయకులు వేల్మల రాంరెడ్డి, వేముల సత్యం గౌడ్, దీటి నర్సింలు, వుచ్చిడి బాల్ రెడ్డి, ఆగుల్ల రాజేశం, మామిళ్ల ఆంజనేయులు, గోవర్ధన్ నాయక్, సారుగు రాకేష్, మిరుదొడ్డి భాను, ముక్క నర్సయ్య, మచ్చ కొండయ్య, గన్నె భాను తదితరులున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రానికి చెందిన మార్త గౌరయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 24,500 చెక్కును ఆదివారం సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల వైద్యం కోసం ఆర్థికసాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరాజు నగేష్, సిరికొండ మల్లయ్య, నాయకులు మార్త గంగాధర్, లింగాల రాజయ్య, మర్రి మల్లేశం, మర్రి రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ బెయిల్ కావాలంటే...

### రూ. 2 లక్షలు ఇవ్వాలని ఎస్ఐ డిమాండ్ అంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

### తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటున్న ఎస్ఐ

నిడమనూరు, మే 21 ప్రభాతవార్త

బంధువుల నడుమ ఘర్షణలో మహిళపై దాడి చేశారంటూ ముగ్గురిపై కేసు నమోదు చేసిన సంఘటనలో స్టేషన్ బెయిల్ కావాలంటే తనకు రూ. 2 లక్షలు లంచంగా ఇవా ్వలని లేని పక్షంలో కనీసం లక్షన్నర ఇవ్వాలని ఎస్ఐ శోభన్‌బాబు డిమాండ్ చేశాడంటూ వాట్సప్ చాటింగ్‌లను కొందరు గత రెండు రోజులుగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతుండగా అవి కాస్తా వైరల్‌గా మారాయి. ఇదంతా తప్పుడు ప్రచారం అని, బెయిల్ నిరాకరించినందుకు నిందితులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆదివారం ఎస్ఐ శోభన్‌బాబు విలేకరుల సమావేశంలో వెల్లడించిన సంఘటన నిడమనూరులో చోటుచేసుకుంది. మండల పరిధిలోని నారమ్మగూడెం గ్రామంలో గత నెల 29న వైరి వర్గాల ఘర్షణలో దుబ్బాక రాంరెడ్డి, దుబ్బాక కుశలవరెడ్డి, వేముల సిద్దార్థరెడ్డిలు మునగాల పద్మ అనే మహిళపై దాడికి పాల్పడ్డారంటూ వచ్చిన ఫిర్యాధుపై ఎస్ఐ శోభన్‌బాబు విచారణ జరిపి కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు రిమాండ్ చేశారు. కాగా ఈ విషయంలో విదేశాల్లో ఉంటున్న ఎ1 ముద్దాయి రాంరెడ్డి కుమారుడు పురుషోత్తంరెడ్డి వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని వేడుకుంటున్నట్లు, దానికి ఎస్ఐ రూ. 2 లక్షలు లంచంగా ఇస్తేనే బెయిల్ ఇస్తానని ఎస్ఐ డిమాండ్ చేసినట్లు తాను అంత ఇవ్వలేను అంటే కనీసం లక్షన్నర రూపాయలైనా ఇవ్వాలని లేకపోతే కోర్టుకు రిమాండ్ చేస్తానని ఎస్ఐ బదులిచ్చినట్లు ఇరువురి వాట్సాప్ చాటింగ్‌లు స్క్రీన్ షాట్ తీసి కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడంతో జిల్లా ఎస్పీకి ఎస్ఐపై ఫిర్యాధు చేసినట్లు వార్తలు వచ్చాయి. కాగా విషయంపై ఆదివారం ఎస్ఐ శోభన్‌బాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఇదంతా



తప్పుడు ప్రచారమని నారమ్మగూడెం కేసులో నిందితులుగా ఉన్న రాంరెడ్డి కుమారుడు పురుషోత్తంరెడ్డి అమెరికాలో ఉంటే అతనికి ఉన్న రెండు ఫోన్లలో ఒకదానిలో తన నెంబర్ వాట్సప్ క్రియేట్ చేసి ఎస్ఐ అధికారక నెంబర్‌లో ఉన్న డిపిని పెట్టుకుని తాను చేసినట్లుగా చాటింగ్‌లు అతనే చేసి వాటిని సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేశారని తాను ఎవరినీ డబ్బులు అడగలేదన్నారు. ఈ విషయంపై తాను ఉన్నతాధికారులకు, సైబర్ క్రైమ్ డిపార్టుమెంట్‌కు ఫిర్యాధు చేసినట్లు తెలిపారు. పూర్తిగా విషయం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు.

## అకాల వర్షంతో తడిన ధాన్యం కొనుగోలు

### చివరిదశకు చేరిన ధాన్యం కొనుగోలు

### సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్ఫురధర్‌రెడ్డి

వేములపల్లి, మే 22 ప్రభాతవార్త

రైటప్: (వేములపల్లి 5)

వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల కారణంగా తడిసి ముద్దయిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్ఫురధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా ధాన్యం కొనుగోలు విషయంలో కొంత ఇబ్బంది జరిగినప్పటికీ అన్నింటికీ అధిమగించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని చివరి ధాన్యం గింజవరకు కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసే విధంగా సహకరించి మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావుకు రైతులపక్షాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు సహకరించిన స్థానిక ప్రజా ప్రతినిధులకు వివిధ శాఖల అధికారులకు ముఖ్యంగా రైతులకు సహకార సంఘం పాలకవర్గానికి సిబ్బందికి ఈసందర్భంగా లారీ అసోసియేషన్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. సహకార సంఘం డైరెక్టర్‌గా పల్లా భిక్షం మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి వలన రైతులు కొంత ఇబ్బందులు పడ్డమాట వాస్తవమైనప్పటికీ సహకార సంఘం ఛైర్మన్ ఆదేశాల మేరకు



కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని కొనుగోళ్లను పరిశీలిస్తూ అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు లారీల కొరతను తీర్చిన ఛైర్మన్ గడ్డం స్ఫురధర్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి వాకిటి నరేష్, డైరెక్టర్ లింగయ్య, బ్యాంకు సిబ్బంది ముక్క వెంకన్న, కొండసాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువుకు గ్రామసర్పంచ్ కళ్యాణలక్ష్మీ కానుక

వేములపల్లి, మే 21 ప్రభాతవార్త



మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన కానుగు లక్ష్మయ్య సునీతల కుమార్తె శ్రీజ వివాహం సందర్భంగా ఆమె గ్రామ పంచాయితీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా దంపతులు నవ వధువు శ్రీజను ఆశీర్వదించారు. గ్రామ కళ్యాణలక్ష్మీ కానుకగా నవ వధువుకు చీర సారెతోపాటు రూ.6,116 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా నవ వధువుతోపాటు ఆమె తల్లిదండ్రులు నామిరెడ్డి రవీనా కరుణాకర్‌రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పందుల జానకిరాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బారి లింగయ్య, కానుగు రాములు, పందుల సైదులు, కందిమల్ల వీరారెడ్డి, అశోక్‌రెడ్డి, పందుల రమణయ్య, బొల్లేపల్లి శ్రీను,ఉగిడి నవీను, జెర్రిపోతుల హరీష్, బొమ్మగాని సైదులు, నెమ్మోజు వంశీ, కందిమల్ల శ్రీనివాసరెడ్డి, ఉజ్వల వల్లమల్ల శేఖర్, రాజు మల్లారెడ్డి యాదగిరిరెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తిరుమలగిరి 21 ప్రభాతవార్త



తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1984 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చనిపోయిన తోటి విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హుస్సేన్, భూపాల్‌రెడ్డి, అశోక్, దీనదయాళ్, మణికుమార్, చోల్లేటి రాములు, కాంతయ్య, వెంకన్న, గోవర్ధన్, పూర్వ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణీత్ స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించాలి

అలగడప(మిర్యాలగూడరూరల్), మే 21 ప్రభాతవార్త

తనకున్న పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం చదువు కొనసాగిస్తూనే తన అభిరుచికి అనువైన ఆటలో రాణించి తన 15వ ఏటనే చదరంగ(చెస్) ఆటలో జాతీయస్థాయి గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించిన ఉప్పల ప్రణీత్ స్ఫూర్తితో నేటి యువత క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. జాతీయస్థాయిలోన చదరంగం క్రీడల్లో గ్రాండ్ మాస్టర్ హోదాను దక్కించుకున్న ప్రణీత్‌ను ఆదివారం ఆయన స్వగ్రామం మిర్యాలగూడ మండలం అలగడపలో ఘనంగా సన్మానించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రణీత్‌ని గజమాల, పూలమాల శాలువాలతో సత్కరించి గొప్ప పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్‌ధనలక్ష్మి దంపతుల ద్వితీయ కుమారుడైన ప్రణీత్ ఉమ్మడి జిల్లాలోని తన 15 ఏటనే గ్రాండ్‌మాస్టర్ పీఠాన్ని దక్కించుకోవడం అభినందనీయమన్నారు. 2022లో 2400 పాయింట్లు అంతర్జాతీయ మాస్టర్‌గా, ప్రస్తుతం 2500 పాయింట్లతో గ్రాండ్ మాస్టర్‌గా అవతరించిన ప్రణీత్ తన రెండున్నర ఏళ్ల వయస్సులోనే ప్రపంచ పటంలోని దేశాలు, రాష్ట్రాలు, రాజధానాల వివరాలతో పాటు భగవద్గీత శ్లోకాలు కంఠత చెప్పారన్నారు. అతనిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రభుత్వ ఉద్యోగులైన తల్లిదండ్రులు ఎన్నో ప్రయాసాలకోర్చి వారి సహకారంతో నిత్య సాధన చేసి 2700 పాయింట్లతో సూపర్ గ్రాండ్‌మాస్టర్‌ను సాధించడంతో పాటు చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ స్థానాన్ని తెలంగాణ నుండి భర్తీ చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. జాతీయస్థాయిలో మన సొంత ఊరు అలగడప పేరును జాతీయస్థాయిలో నిలిపిన ప్రణీత్‌ను పలువురు అభినందించి మిఠాయిలు తినిపించి ప్రోత్సాహించారు. అంతకు ముందు గ్రామస్తులు ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు మహిళ కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోన రాష్ట్ర ఆగ్రోస్ అభివృద్ది సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, చిట్టిబాబునాయక్, గడగోజు ఏడుకొండల్, పలువురు సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కష్టాలను తీర్చిన ప్రాజెక్టు వద్దనే వేడుకలు

**కోమటిరెడ్డి కల నెరివేరిన వేళ.....**

**జన్మదిన వేడుకలకు సర్వ సిద్ధం చేస్తున్న నాయకులు**

నార్కట్‌పల్లి, మే 21 ప్రభాతవార్త

తన చిరకాలవాంఛగా రైతుల మరియు ప్రజల ఇక్కట్లను తగ్గించడానికి తన ఊపిరి చివరి వరకు పోరాడుతానని ప్రజలకు హామీ ఇచ్చిన భువనగిరి పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ ను ఒప్పించి శంకుస్థాపన చేసిన బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు పూర్తయి వారి కష్టాలు తొలగడంతో తన చిరకాల కల తీరడంతో ఆనందోత్సాహాలతో నదీమతల్లికి పూజలు చేసి అక్కడే అందరి సమక్షంలో జన్మదిన వేడుకలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.కోమటిరెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఈ నెల 23 న ఆయన 60వ పుట్టిన రోజు వేడుకలను అట్టహాసంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.సభా ప్రాంగణ ఏర్పాట్లను ఆయన స్థానిక నాయకులతో కలిసి సమీక్షిస్తున్నారు.దాదాపు 30000 మంది నాయకులు, కార్యకర్తల సమక్షంలో వేడుకలు జరిగేలా ఏర్పాటు చేస్తున్నారు.రానున్న ఎన్నికల నేపధ్యంలో ఈ సభ ప్రాముఖ్యత సంతరించుకోనున్నది.ప్రాజెక్టు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఆయన హైద్రాబాదునుండి నార్కట్‌పల్లికి చేరుకున్న తరువాత దాదాపు 5 వేల ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీని రిజర్వాయర్ వరకు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు చేసిన తరువాత సభాప్రాంగణానికి చేరుకుని కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని నాయకులంతా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.



# జాతరకు ముస్తాబైన మహిషాసురమర్ధిని ఆలయం

**- పెద్ద ఎత్తున తరలి రానున్న భక్తులు- తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు**

అడవిదేవులపల్లి మే 21 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో కొలువైన మహిషాసురమర్ధిని కనకదుర్గమ్మవారి ఆలయం జాతరప్రారంభానికి ముస్తాబైంది. భక్తులు కోరిన కోర్కెలు తీరే ఆరాధ్యదైవంగా భావించే కనకదుర్గమ్మవారి ఆలయం పునః ప్రతిష్టతో నూతన శోభను సంతరించుకుంది. జాతరకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పలువురిని ఆకట్టుకుంది. ఈ జాతరకు మ ండలపరిధి నుండే కాకుండా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుండి, ఇతర జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలి రానున్నారు. భక్తకోటి కోర్కెలు తీర్చే కల్పవల్లి, అడవిదేవులపల్లి గ్రామం కనకదుర్గ అమ్మవారి జాతర ఈ నెల 21 నుండి 29వరకు అత్యంత వైభవంగా జాతర ఉత్సవాలు జరగనున్నాయి. ప్రతి సంవత్సరం మే చివరి వారం లో అమ్మవారి జాతరను నిర్వహిస్తారు. ఈ సంవత్సరం పునః ప్రతిష్ట తర్వాత జాతరను నిర్వహిస్తుండటంతో పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నారు. కనకదుర్గమ్మ జాతర సంబరాలు మైదలైనాయి. ఈ జాతర ఉత్సవాలు ఈనెల 21న బియ్యంకోల, 22న పుట్టను, 23న పుట్టబంగారు, 24న జలబిందెలు, 25న సిరిమాను ఊరేగింపు, 26న కుంకుమబండ్లు, 27న దుర్గమ్మబలి, 28న ఈదమ్మబలి, 29న దీవెన బండారి వంటి కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహిస్తారు. పెద్ద ఎత్తున జరిగే కనకదుర్గమ్మవారి జాతర ఉత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ ని అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



# నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

**- బిఎస్‌పి జిల్లా ఇంచార్జ్ రాపోలు నవీన్**

నేరేడుచర్లటౌన్ మే 21 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేయాలని బహుజన్ సమా జ్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్ డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో ప్రభుత్వ స్థ లంలో గుడిసెలు వేసి ఆక్రమించిన వారికి మద్దతు తెలిపిన సందర్భంగా మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు కావాలని గత మూడు రోజులుగా దీక్షలు చేస్తున్న నిరుపేదలవైపు కన్నెత్తి చూడలేదని అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్‌రూంలు ఇస్తామని చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలు అన్యా క్రాంతమవుతునా న్నయన్నారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న ప్రజలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపంగు ఉపేందర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు బొల్లగాని సుబ్బుగౌడ్, నరసి ంహారావు, హుస్సేన్, మెరుగు మట్టపల్లి, వాసా కరుణాకర్ తదితరులు పాల్గొన్నా న్నారు.

## రూ. 100 కోట్ల నిధులు మంజూరుకు సీఎం కెసిఆర్‌కు వినతి

కోదాడ రూరల్, మే 21 ప్రభాతవార్త



కోదాడ నియోజకవర్గ అభివృద్దికి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ. 100 కోట్లు మంజూరు చేయాలని సీఎం కెసిఆర్‌ను కోరినట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తెలిపారు. శనివారం హైద్రాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ అభివృద్ధిప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నుండి మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. కోదాడ మున్సిపాలిటీ అభివృద్దికి, కోదాడ పెద్ద చెరువు మినీ ట్యాంకు బండ్ అభివృద్దికి, నియోజకవర్గంలోని పలు పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

చింతపల్లి,21మే,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ఆదివారం అక్రమంగా తరలిస్తున్న గోవుల వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం కొండమల్లేపల్లి సంతనుండి హైద్రాబాద్‌కు అశోక్ లేలాండ్

వాహనాలలో 7 ఆవులు, 1 కోడెదూడను ఒకదానిపై ఒకటివేసి హింసిస్తూ కబేళాలకు తరలిస్తుండగా పట్టుకుని పోలీస్‌లకు అప్పగించినట్లు బజరంగ్‌దళ్ నాయకులు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు వాహనాన్ని స్వాధీన పరుచుకుని గోవులను గురునానక్ గోశాల వెల్దాండాకు పంపి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో సోమరాజ్ ప్రదీప్‌కుమార్, గజ్జ అభినవ్‌గౌడ్, కంచుకట్ల వినోద్,శ్రవణ్ ,భాస్కర్,సాయి, గొడుగు శ్రీను , వెన్నం శేఖర్, రాజు, నరేష్, వెంకటేష్‌లు ఉన్నారు.